



# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

6 పేజీలు

మంగళవారం 21, జనవరి 2025





# పి జి ఆర్ ఎస్ కు 276అర్జీలు: జిల్లా కలెక్టర్



(చిత్తూరు, జనవరి 20 మనం న్యూస్): పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డిఆర్ఓ కె. మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ–ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు.

**మొత్తం: 276అర్జీలు**

ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖకు సంబంధించి- 228, పంచాయతీ రాజ్- 3, పోలీసు శాఖ- 7, డిస్ట్రిక్ట్ రిజిస్టర్ -2, అనిమల్ హస్బండ్రీ %-% 5, హార్టికల్చర్ %-% 1, డి ఆర్ డి ఏ- 10, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ %-% 4, డీఈవో %-% 2, డిఎం అండ్ హెచ్ ఓ %-% 2, హౌసింగ్ %-% 3, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో -1, మార్కెటింగ్ %-% 1, ఐసిడిఎస్ -1, రెస్కో -1,

ఎల్ డిఎం %-% 1, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ %-% 1, సోషల్ వెల్ఫేర్ %-% 1, డిస్ట్రిక్ట్ వాటర్ రిసోర్స్ ఆఫీసర్ %-% 1, ఎంపీడీవో సదుం %-% 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ డిఆర్ఓ, ఆర్ డి ఓ లకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్షర యజ్ఞం స్టడీ సెంటర్స్‌లోని విద్యార్థులకు స్వెటర్స్ పంపిణీ.

మదనపల్లి, జనవరి 20, మనం న్యూస్: మదనపల్లి పట్టణంలో మారుమూల ప్రాంతాల్లో శిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10 స్టడీ సెంటర్స్ లోని విద్యార్థిని విద్యార్థులకు 250 స్వెటర్స్ ను అక్షర యజ్ఞం ప్రాజెక్టు డైరెక్టర్ వావిలాల తేజస్విని సోమవారం రాత్రి మదనపల్లి పట్టణంలో పంపిణీ చేశారు.పట్టణం లోని స్టడీ సెంటర్లను ఆమె సందర్శించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పట్టణంలోని 10అక్షర యజ్ఞం కేంద్రాలలో ఉపాధ్యాయుల పనితీరుపై ఆమె ఆరా తీశారు. స్టడీ సెంటర్లలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ మరింత మెరుగ్గా పనిచేయడానికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కురబలకోట ఎంఈఓ ద్వారకనాథ్ మాట్లాడుతూ ఎంతో ఉన్నత చదువులు చదివి దేశ విదేశాల్లో సైతం పనిచేస్తూ స్వలాభం కోసం కాకుండా మన దేశం మన రాష్ట్రం మన జిల్లా మన ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద పిల్లలకు విద్య పరంగా సహాయం చేయాలన్న వావిలాల తేజస్విని సంకల్పం ఎంతో గొప్పదని ఆయన అన్నారు. మదనపల్లి పట్టణ పరిసర ప్రాంతాల్లోనే కాకుండా మారుమూల గ్రామాలలో సైతం అక్షర యజ్ఞం స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయాలని తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం విద్యాభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అక్షర యజ్ఞం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ స్వాతి చక్రపాణి,శిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ శేఖర్, స్టడీ సెంటర్స్ లోని ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలకు పరిష్కారం చూపండి

**ఎంపి లకు సంయుక్త కిసాన్ మోర్చా వినతి**

**జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శు డాక్టర్: టి జనార్ధన్**



పలమనేరు, మనం న్యూస్: జనవరి 20: ఢిల్లీ కేంద్రముగా కొనసాగుతున్న రైతు ఉద్యమం పట్ల ఉదాశీనత తగదని సత్వరం పరిష్కార మార్గం చూపాలని రైతు సంఘాల సమన్వయ సమాఖ్య పేర్కొంది. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు ఎంపీలకు అర్జీలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ల ప్రసాద్ వ్యక్తిగత కార్యదర్శికి రైతు సంఘ అధ్యక్ష,కార్యదర్శులు డా// టి.జనార్ధన్, కె.మునిరత్నం నాయుడు,వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ ఉధ్యమం నేపధ్యం లో రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్ పి)కల్పించక కేంద్రం పెడచెవిన పెట్టడం దారుణం అన్నారు.. రైతు నాయకుడు దల్లేవాల ప్రాణాలను కాపాడాలని, నూతన మార్కెటింగ్ చట్టాలు రద్దు చేయాలని, విద్యుత్ బిల్లును ఉపసంహరించాలని, మ్యాంగో బోర్డు ఏర్పాటుకు సత్వరం చర్యలు తీసుకోవాలని, ఏనుగుల బెడద నుండి రైతుల ప్రాణాలను కాపాడి పంటలను సంరక్షించాలని వారు పేర్కొన్నారు. రైతు ఉద్యమానికి సంఘీభావంగా ఈనెల 26న రెవిన్యూ డివిజన్ కేంద్రాల వద్ద స్కూటర్ ర్యాలీ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు ఎస్ నాగరాజు, సురేంద్ర, మణి , తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలి.



చౌడేపల్లి జనవరి 20 మనం న్యూస్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలని పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ అన్నారు సోమవారం చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో ఆయన వాహనాలను తనిఖీ చేశారు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## క్లస్టర్ ఇంచార్జిలతో ఎమ్మెల్యే కోటంరెడ్డి సమీక్ష సమావేశం

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి,టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలతో సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జిలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కార్యకర్తల కష్టనష్టాలపై క్లస్టర్ ఇంచార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. స్థానిక డివిజన్ లో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున టిడిపి సభ్యత్వాలు చేయించడంలో క్లస్టర్ ఇంచార్జ్ లతోపాటు టిడిపి నేతలు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేశారని వారి పనితీరుపై ప్రశంసలు గుప్పించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో స్థానికంగా ఉన్న సమస్యలను తెలియజేసి అభివృద్ధికి మరింత దోహదపడాలన్నారు. నెల్లూరు నగరంలో దోమల బెడద అధికంగా ఉందని దీనిపై స్థానిక అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని, అనంతరం దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల్లో క్లస్టర్ ఇంచార్జిలు అధికారులతో కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## లోకేష్ బాబు సమర్ధవంతమైన నాయకుడు

**డిప్యూటీ సి.ఎం పదవికి అర్హుడు**



మహాజన సైన్యం(యం.జే.ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు, టిడిపి యువ నాయకుడు చేవూరు

కావలి, మనం న్యూస్:యువ నాయకుడు, మంత్రి లోకేష్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా నేను సమర్ధిస్తున్నాను అని సమర్ధతను, పనితీరు గురించి మహాజన సైన్యం(యం.జే.ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు తెలుగుదేశంపార్టీ యువ నాయకుడు చెవూరు సురేంద్ర తెలిపారు. 2023 జనవరి 27న యువ గళం పాదయాత్ర ప్రారంభించి దాదాపు 3,132 కిలో మీటర్లు కుప్పం నుండి శ్రీకాకుళం దాకా పాదయాత్ర చేసి 2023 డిసెంబర్ లో పాదయాత్ర ముగించుకొని, పేద వాడి కష్టాలు తెలుసుకొని అధికారంలోకి వచ్చిన తరువాత వారికి అన్నదమ్ముడి లాగా అండగా నిలిచిన నిజమైన నాయకుడు అని కొనియాడారు. తనకు తానుగా ఒక ఋషి లాగా కఠోరమైన దీక్ష చేసి, విలాసవంతమైన సౌకర్యాలు వదిలిపెట్టి సామాన్యుడిగా సమాజంలోకి అడుగుపెట్టి ప్రతి పేదవాడి కన్నీటిని తుడవటానికి పాదయాత్రతో ముందుకు కదిలి సమర్ధవంతమైన నాయకుడిగా చరగని ముద్ర వేసిన తండ్రిని మించిన తనయుడు లోకేష్ అని కొనియాడారు. ఎన్నో అవమానాలు, ఆటంకాలు, వ్యక్తిగత విమర్శలు, నిర్బంధాలు మరియు దాడులను సైతం ఛేదించి అభిమన్యుడికి అన్నగా నిలిచాడు అన్నారు. ఆపద అన్న ప్రతి పేదవాడికి కొండంత అండగా నికరంగా

# అన్న క్యాంటీన్లలో సమయపాలన పాటించండి

**కమిషనర్ సూర్య తేజ**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్ )నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లో సమయపాలన పాటించాలని కమిషనర్ సూర్య తేజ నిర్వాహకులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 19వ డివిజన్ శ్రీహరి నగర్, ముత్యాల పాలెం, రామలింగాపురం ప్రాంతాల్లో అధికారులతో కలిసి కమిషనర్ పర్యటించారు.

రామలింగాపురం అన్న క్యాంటీన్ ను సందర్శించి అల్పాహారం నాణ్యత, రుచి పరిశీలించిన అనంతరం ప్రజలకు కమిషనర్ స్వయముగా వడ్డించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వహకులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క క్యాంటీన్లో మూడు షిఫ్ట్ లకు గాను ఏడు మంది సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. అవసరమైన మేరకు సిబ్బందిని వెంటనే నియమించుకుని విధులు కేటాయించాలని ఆదేశించారు. మూడు పూటలా క్యాంటీన్ మొత్తాన్ని శుభ్రం చేసి పరిశుభ్రమైన వాతావరణం లోనే ప్రజలకు ఆహారాన్ని వడ్డించాలని కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ చెందిన ఖాళీ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని, స్థలాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అదేవిధంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రైవేటు వ్యక్తుల స్థలాలను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ తొలగింపు, జంగల్ క్లియరెన్స్ వంటి పనులను నిరంతరం డివిజన్ పరిధిలో చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ముత్యాల పాలెం ప్రాంతంలో సీసీ రోడ్డు ఎక్స్టెన్షన్ కొరకు నిర్మాణ అంచనాలను సిద్ధం చేయమని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించి తొలిదశలోనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు.

విధుల్లో నిర్లక్ష్యంగా, వ్యవహరించినందుకు, ఆదేశించిన పనులను నిర్వహించినందుకు స్థానిక డివిజన్ పరిధిలోని ఫిట్టర్, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధి మదన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, రెవెన్యూ అధికారి ఇనాయతుల్ల, ఈ.ఈ. శేషగిరి రావు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల క్వాలిటీ పరిష్కారం కోసం ఆడిట్

**కలెక్టర్ ఆనంద్**

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 405 అర్జీలు**



నెల్లూరు, మనం న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల నాణ్యమైన పరిష్కారం కోసం ఆడిట్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని ఆడిట్ చేయడానికి 19 మంది జిల్లా అధికారులను నియమించామన్నారు. ఈ అధికారులందరూ అందిన అర్జీల పరిష్కారం నాణ్యతగా జరుగుతుందో లేదో ఆడిట్ చేయాలన్నారు.ఆడిట్ చేసిన వాటిలో కొన్నింటిని తన పరిశీలనకు పంపాలని అధికారులను ఆదేశించారు.వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలి : స్టూడెంట్ యూనియన్**

జిల్లాలో పలు ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు నిబంధనలు పాటించడం లేదని, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని ఓ స్టూడెంట్ యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇటీవల తరచుగా ప్రైవేటు బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని, ప్రైవేటు బస్సులను క్షుణ్ణంగా పరిశీలించి ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. నిబంధనలు పాటించని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

**మైపాడు బీచ్‌లో పర్యాటకులకు వసతి సౌకర్యాలు కల్పించాలి**

ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్రతీరానికి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని, వీరికి తగిన భద్రత, మౌలిక వసతులు కల్పించాలని ఇందుకూరుపేట మండల బీజేపీ నేతలు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. సూదూర ప్రాంతాల నుంచి వస్తున్న పర్యాటకులు సముద్రంలో అలల తాకిడికి గురై ఒడ్డుకు రాలేక ప్రాణాలు కోల్పోతున్నారని, వెంటనే ఇక్కడ భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసిన తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో మహిళలకు రక్షణ లేదని, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వెంటనే గస్తీని ముమ్మరం చేయాలని వారు కలెక్టర్‌కు అర్జీ అందజేశారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 405 అర్జీలు**

పజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 405 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 163, పోలీస్ శాఖకు 73,మున్సిపల్‌శాఖకు సంబంధించి 50, సర్వేకు 18, పంచాయతీరాజ్‌శాఖకు 31, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 7 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, పీడీ నాగరాజ కుమారి, డ్వామా పిడి గంగా భవాని, డిఎంహెచ్వో సుజాత, హౌసింగ్ పిడి వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, పంచాయతీ రాజ్








# ఘోర రోడ్డు ప్రమాదం.. కారు బస్సు డీ.. ఇరువురు మృతి

**ముగ్గురు పిల్లలకి తీవ్ర గాయాలు....**

**ప్రమాదాలకు నిలయం కుక్కల దొడ్డి, మా మండూరు రోడ్లు...**

రేణిగుంట: జనవరి 20, మనం న్యూస్ ప్రతినిధి. తిరుమల శ్రీవారి నీ దర్శించుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వెళుతుండగా రేణిగుంట మండలం కుక్కలదొడ్డి సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాదు పటాన్ చెరువు, అంబేద్కర్ కాలనీకి చెందిన సందీప్ (35) అతని భార్య అంజలి దేవి (30) ఇద్దరు కుమార్తెలు కుమారుడుతో కలిసి దైవ దర్శనార్థం హైదరాబాదు నుండి తిరుమల విచ్చేసి స్వామివారి ఆదివారం దర్శించుకుని సోమవారం ఉదయం తిరుపతి నుండి హైదరాబాద్ బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో రేణిగుంట మండలం కుక్కల దొడ్డి సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. కాశ్మీర్ నుండి ఎదురుగా వస్తున్న బస్సు ను కారు ఢీకొట్టడంతో ఘటనా స్థలం వద్ద సందీప్ అతని భార్య అంజలీదేవి మృతి చెందారు. కుమార్తెలు సోనాలి షా(14) మరో కుమార్తె (9) కుమారుడు రుద్ర ప్రతాప్ షా(7) లు తీవ్ర గాయాల పాలయ్యారు. దీంతో వెంటనే రేణిగుంట అర్బన్ పోలీసులు స్పందించి మెరుగైన వైద్యం నిమిత్తం సమీపంలోని అమర హాస్పిటలకు 108 వాహనం ద్వారా తరలించారు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.. ఆ రోడ్లో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని ప్రయాణించాల్సిందే. ఆ రోడ్డు మృత్యు ఘోష ప్రమాదాలకు నిలయంగా ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందే. బాలపల్లి కుక్కల దొడ్డి మామండూరు రహదారులు నిత్యం రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ప్రమాద సూచికలు ఏర్పాటుచేసిన అతివేగం ఎన్నో ప్రాణాలు మృత్యువాత పడుతూ ఉన్నారు. ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన సూచనలు సూచికల బోర్డులు ఏర్పాటు చేసి డ్రైవర్లకు దిశ నిర్దేశం చేయాలని, అలాగే ప్రతి గ్రామాల ముందు స్పీడ్ బ్రేకర్లను కూడా ఏర్పాటు చేయాలని మలుపుల వద్ద సూచికల బోర్డు ఏర్పాటు చేసి పోలీసులు తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు..

## జాతీయ భావం ఉట్టిపడేలా

# గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించండి

**గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయండి : డి ఆర్ ఓ**



(చిత్తూరు, జనవరి 20 మనం న్యూస్) : జాతీయ భావం ఉట్టిపడేలా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను డిఆర్ఓ కె. మోహన్ కుమార్ ఆదేశించారు.

సోమవారం స్థానిక సచివాలయం లోని డి ఆర్ ఓ సమావేశ మందిరంలో ఈనెల 26వ తేదీన చిత్తూరు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో డి ఆర్ ఓ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమ పూర్తి సమన్వయం చిత్తూరు ఆర్ డి ఓ, ప్రోటోకాల్, సిటింగ్ ఏర్పాట్లు, ఆహ్వాన పత్రికల ముద్రణ పంపిణీ విధులు చిత్తూరు తహశీల్దార్, భద్రతా ఏర్పాట్లు, స్టేజి డెకొరేషన్ విధులు పోలీస్ శాఖ వారు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థుల పాల్గొనేలా బాధ్యత డి ఈ ఓ, ఆస్తుల పంపిణీ కార్యక్రమం ను డి ఆర్ డి ఏ పి డి, అత్యవసర వైద్య సేవలను డి ఎం అండ్ హెచ్ ఓ, పారిశుద్ధ్యం, నీటి సరఫరా విధులను చిత్తూరు మున్సిపల్ కమిషనర్, అగ్నిమాపక వాహనాల ఏర్పాట్లను డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, స్టాల్స్ ఏర్పాటును వ్యవసాయ శాఖ జేడి, సమగ్ర శిక్ష ఏపిసి, హౌసింగ్ పిడి, డిఆర్డిఏ పిడి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి, విస్తృత ప్రాచార ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్ ఏర్పాట్లను సమాచార శాఖ అధికారులు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ బాబు, డ్వామా, డిఆర్డిఏ పిడి లు రవి కుమార్, శ్రీదేవి లు, డిఈఓ వరలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణ, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఇంచార్జ్ పిడి గోపాల్ నాయక్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ కులశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



**తిరుపతి జిల్లా ఎస్పీ గా మరోసారి హర్షవర్ధన్ రాజు నియామకం -రెడ్ శాండల్ టాస్క్ ఫోర్స్ ఎస్పీగా సుబ్బరాయుడు నియామకం**

# ప్రజల నుండి వచ్చే వినతులు త్వరితగతిన పరిష్కరించండి

**కమిషనర్ ఎన్.మౌర్య**






ప్రజల నుండి వచ్చే వినతులు సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 10 మంది, మరో 40 మంది వినతులు ద్వారా సమస్యలను విన్నవించారని కమిషనర్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా ఆకుతోట వీధిలో మురుగు కాలువలు శుభ్రం చేయాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, కోటకొమ్మల వీధిలో సెట్ బాక్ లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు, చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయ నగర్ లో కుక్కల సమస్య పరిష్కరించాలని, భవాని నగర్ లో యుడిఎస్ సమస్య పరిష్కరించాలని, సాయి విష్ణు లే ఔట్ నందు కాలువలు నిర్మించాలని, రవీంద్ర నగర్ నందు రోడ్లు, మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని ప్రజలు వినతులు సమర్పించారని తెలిపారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ. లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సనాతన ఆధ్యాత్మిక ధర్మం విశ్వ వ్యాప్తం కావాలి

**ఘనంగా సనాతన సాదు సన్మాన సమ్మేళనం**

**ఆర్ హెచ్ వి ఎస్ చే డెహ్రాడూన్ లో విజయవంతంగా ఆధ్యాత్మిక సదస్సు**

**మార్చిలో తిరుపతి నుంచి అయోధ్య వరకు శ్రీరామ రథయాత్ర**



తిరుపతి, జనవరి 20 : తిరుపతి నుంచి అయోధ్య వరకు మార్చి నెలలో శ్రీరామ రథయాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో డెహ్రాడూన్ లో ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించి హిందూ సనాతన సాధువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కల్కి భగవాన్, రమేష్ చంద్ర ద్వివేది, నవీన్ చంద్ర శుక్ల మాట్లాడుతూ హిందూ భావజాలాలను, ఆధ్యాత్మికతను, సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత నేటి యువతీ యువకులపై ఉందన్నారు. మార్చి నెలలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతి నుంచి అయోధ్య వరకు 45 రోజులపాటు శ్రీరామరథ యాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఊరువాడలలో శ్రీరామ నామ భజనలతో శ్రీరామ జెండాను ప్రతి ఇంటి పై ఎగురవేసేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాఖండకు చెందిన ప్రముఖులు వినోద్ చమౌళి, ఖజాందాస్, అనిల్ గుప్తా, పండిత్ సుభాష్ జోషి, విపిన్ జోషి, రమేష్ చంద్ర ద్వివేది, నవీన్ చంద్ర శుక్ల, మహారాష్ట్ర కు చెందిన కల్కిమహారాజ్ జీ,శ్రీ రామానంద సరస్వతి మహారాజ్, బాపూజీ, రాములుజి, రవీంద్రపురి, కృష్ణ కిషోర్, గుండ్రాజు సుకుమార్ రాజు అన్ని రాష్ట్రాలకు చెందిన ముఖ్య ప్రతినిధులు హాజరయ్యారు, హిందూ సనాతన ఆధ్యాత్మిక ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతోందన్నారు. ఇందుకు తగ్గట్టు క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి ధర్మ ప్రచారం కోసం చర్యలు చేపట్టాలన్నారు. గౌరవ్ జైన్, పూజ సింగ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో సంజయ్ గర్గ్, లోకేష్ సింగ్, పూజా సింగ్, సీమ సింగ్, గౌరవ్ జాన్, వినయ్ ప్రజాపత్ నితిన్ జైన్, హరీష్ బిజులవాన్, సిబ్బే శేషు వాన తదితరులకు అయోధ్య శ్రీరామ మందిరం చిత్ర పటం మెమెంటో తో పాటు శాలువా కప్పి రామనామ స్పటిక మాలను వేసి ఘనంగా సన్మానించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం: ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక



(చిత్తూరు, జనవరి 20,మనం న్యూస్): చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంత చందోలు, %ఖ్రూ% గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని సోమవారం జిల్లా %ఖూ=% పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 66 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, వాటిని సమర్థవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు దారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి, అడిషనల్ ఎస్పీ ని మరియు చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీ టి. సాయినాథ్ ని కలిసి తమ సమస్యలను వినిపించారు.

ఫిర్యాదులకు స్పందిస్తూ, బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలంటూ అడిషనల్ ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 66 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు...చీటింగ్ – 1, కుటుంభ తగాదాలు %–% 14, వేదింపుల %–% 1, ఇంటి తగాదాలు %–% 2, భూ తగాదాలు %–% 22, డబ్బు తగాదాలు %–% 19, ఆస్తి తగాదాలు – 7.



## దివ్య చక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు ఎలిమెంట్లు ఉపయోగించండి.

**తాసిల్దార్ సిఐ ఆధ్వర్యంలో ర్యాలీ.**

బంగారుపాళ్యం జనవరి 20 మనం న్యూస్. బంగారుపాలెం మండలంలోని సోమవారం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్. సీఐ కత్తి శ్రీనివాసులు. వారి సిబ్బందితో బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా మండలంలోని ప్రతి దివ్య చక్రవాహనం దారులు ప్రతి ఒక్కరూ ఎలిమెంట్లో వాడాలని బంగారుపాళ్యం మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్. సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువ కావడంతో ఎలిమెంట్లో ధరిస్తే ప్రతి ఒకరుకు ఏ ప్రమాదం జరగకుండా ఉంటుందని అన్నారు. దివ్య చక్రవాహనలో వెళ్లేవారు ఎక్కువ స్పీడ్ గా వెళ్లకుండా అని అన్నారు. రేపటినుండి ప్రతి ఒక్కరు ఎలిమెంట్లు తప్పనిసరిగా వాడాలని అన్నారు. ఈ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఈ నిబంధనలు తప్పితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు బెంగళూరు చెన్నై జాతర దారి మీదుగా అరగొండ రోడ్డు తాసిల్దార్ కార్యాలయం వరకు పోలీసులు. తాసిల్దార్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో పీజీఆర్ఎస్ వినతులు పరిష్కరించాలి



(చిత్తూరు, జనవరి 20,మనం న్యూస్) : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్) ద్వారా అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. ఫిర్యాదులు, వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ -3, రెవెన్యూ-1, మెప్మా-1, ప్రధాన కార్యాలయం-1 చొప్పున మొత్తం ఆరు వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్కిల్ హబ్ కేంద్రంలో యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ.

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



(చిత్తూరు, జనవరి 20,మనం న్యూస్) : నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించమే లక్ష్యంగా ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక "స్కిల్ హబ్ కేంద్రం" మంజూరు అయినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. చిత్తూరులోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) ద్వారా యువతకు అసిస్టెంట్ ఎలక్ట్రీషన్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్ విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 8వ తరగతి, ఆపై విద్యార్హత కలిగిన 15-42 సంవత్సరాల మధ్య ఉన్నవారు ఇందుకోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రోజుకు నాలుగు గంటలు మాత్రమే శిక్షణ ఉంటుందని, శిక్షణానంతరం సర్టిఫికెట్లు జారీ చేయడంతో పాటు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జనవరి 21వ తేదీ నుండి ఈనెల 26వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం ఎన్ఏసీ స్కిల్ హబ్ శిక్షణ కేంద్రం, ఇరువారం, చిత్తూరు, 9989245224, 9000881066, 9966489502 సంప్రదించాలని కోరారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి.

**స్మార్ట్ సిటీ పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య**

స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న సిటీ ఆపరేషన్ సెంటర్(నగరపాలక సంస్థ కార్యాలయం), మల్టి లెవల్ కార్ పార్కింగ్, శ్రీనివాస సేతు లో పెండింగ్లో ఉన్న సుందరీకరణ, మురుగునీటి కాలువలు, వినాయక సాగర్ వద్ద పెండింగ్ లో ఉన్న కూరగాయల మార్కెట్, స్విమ్మింగ్ పూల్ పనులను ఇంజినీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి సోమవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో బాగంగా నగరంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అన్ని అభివృద్ధి పనులకు గడువు ఇవ్వడం జరిగిందని అన్నారు. అన్ని గడువు లోపు నాణ్యతలో పూర్తి చేయాలని అన్నారు. కొర్లగుంటా వద్ద మురుగునీటి కాలువ నిర్మాణంపై ఎక్కువ పిర్యాదులు వస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ. చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, మధు, రమణ, లలిత, వెంకట ప్రసాద్, ఏ.సి.పి. బాలాజి, ఏఈకాం ప్రతినిధి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## విశ్రాంత గ్రంథాలయాధికారి



విజయకుమార్ గడియా రచించిన " చిత్తూరోడి కతలు " పుస్తకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ శర్మ గారు స్వీకరించారు.కార్యక్రమంలో డెప్యూటీ లైబ్రరియన్ శ్రీమతి ఆర్.లలిత..సీనియర్ అసిస్టెంట్ రాజకుమార్..అసిస్టెంట్ లైబ్రరియన్ గజేంద్రబాబు..పూర్ణిమ.. దేవి..మునీంద్ర..తులసి తదితరులు పాల్గొన్నారు.



**ఐరాల మండలం ఐరాల షాదీ మహల్ లో ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశం ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ అన్నగారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు**



## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ ఆదాయం ఒక్కోటి 80 లక్షలు రూపాయలు

కాణిపాకం జనవరి 20 మనం న్యూస్.శ్రీ స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 24 రోజులకు రాబడిన ఆదాయం - 1,80,98,986/- రూపాయలు, బంగారం :-27. గ్రాములు. వెండి :- 961. గ్రాములు. గో సంరక్షణ హుండీ ద్వారా - 9,525/- రూపాయలు. నిత్య అన్నదానం హుండీ ద్వారా - 41,517/- రూపాయలు. ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ గారు, తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, ఏఈఓలు - రవీంద్రబాబు, ఎస్.వి. కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, హుండీ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానానికి నాలుగు రూ.లక్ష విరాళం



కాణిపాకం జనవరి 20 మనం న్యూస్. శ్రీ స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం 3,00,116/- రూపాయలు, (చెక్కు) మరియు గో సంరక్షణ ట్రస్ట్ విరాళం - 1,00,116/ రూపాయలు, మొత్తం 4,00,232/ దాత శ్రీ హనుమంతరావు గారు, వారి కుటుంబ సభ్యులు వరంగల్, తెలంగాణ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్య క్ర మంలో సూపరిండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## మొగిలి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు

బంగారుపాలెం జనవరి 20 మనం న్యూస్. స్వయముగా వెలసియున్న శ్రీ మొగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం. 7.30 నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలను నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి మునిరాజు. ఆలయ ధర్మకర్త ఎంబి విజయకుమార్ తెలిపారు. ఆలయ సాంప్రదాయపాలెం ఆలయ అర్చకులు దండుపాని గురుకుల్. సోమేశ్వర గురుకుల్. అష్వేశ్వర గురుకుల్. రెడ్డప్ప గురుకుల్. ఆలయాన్ని శుభ్రపరచి ఆలయ అర్చకులు ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకంచారు నిర్వహించారు. సర్ప నివారణ పూజలకు మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. టేకు మంద. బలిజిపల్లి. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. కేజీ సత్రం. పాలమాకులపల్లి. గుండ్లకటమించి. సంక్రాంతి పల్లి. చిత్తూరు. పలమనేరు. వీకోట. బైరెడ్డిపల్లి. కుప్పం. శాంతిపురం. జిల్లాగాని జిల్లా అన్నమయ్య జిల్లా. బాలాజీ జిల్లా. రాష్ట్ర కర్ణాటక. తమిళనాడు మహిళా భక్తులు. భారీ సంఖ్యలో పాల్గొని సోమవారం కాడముతో మొగిలి ఆలయములో నిర్వహించారు. పూజకు తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది అన్ని బస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు

## నేడు కలుపు నివారణ పనిముట్లపై రైతులకు శిక్షణ

శాంతిపురం మండలం జనవరి 20 మనం న్యూస్: మండల పరిధిలోని దండికుప్పం గ్రామ సచివాలయం నందు మంగళవారం ఉదయం 9:30 గంటలకు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు కలుపు నివారణ యంత్ర పరికరాల వినియోగం,కలుపు యాజమాన్య పద్ధతులపై శిక్షణా మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు,జిల్లా వనరుల కేంద్రం అధికారులు,పలమనేరు సహాయ వ్యవసాయ సంచాలకులు,మండల వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు,పాల్గొని రైతులకు శిక్షణ,వివిధ పథకాల గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు.కావున రైతులు,మండల స్థాయి ప్రజాప్రతినిధులు హాజరు కావాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## పశు సంవర్ధక శాఖ ఉచిత పశు ఆరోగ్య శిబిరం..

**ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు...**



ఎస్ఆర్ పురం జనరి 21 (మనం న్యూస్).. మండలంలోని ప్రతి గ్రామాలలో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని క్షీరసముద్రం గ్రామంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో పశు సంరక్షణ కోసం పాడి రైతులకు గోకులం షెడ్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని వివరించారు. ఈ ఉచిత పశువైద్య శిబిరాలు జనవరి 21 నుండి 30వ తేదీ వరకు మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది, పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు, పశు వైద్య సిబ్బందులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన టిటిడి ఈవో



తిరుపతి(టీటీడి), జనవరి20, మనం న్యూస్: కడప జిల్లా దేవుని కడపలో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ ను టిటిడి ఈవో శ్రీ జె.శ్యామలరావు ఆవిష్కరించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్లో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. జనవరి 28 నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా జనవరి 28వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల మధ్య అంకురార్పణ జరుగనుంది. జనవరి 29వ తేదీ ఉదయం 9.30 గంటలకు మీన లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300/- చెల్లించి గృహస్తులు (ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం భక్తులు పుష్పాలను సమర్పించవచ్చు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తి సంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సిఈ శ్రీ సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అండతో జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం...!

**పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి**

**క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్**

**సంక్షేమంతో మెరుగైన జీవనోపాది: మునస్వామి నాయుడు**









చిన్నగొట్టిగల్లు జనవరి 21 మనం న్యూస్ : జీవవైవిధ్యాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. సోమవారం చిట్టిచర్ల పంచాయతీ సర్పంచ్ నాగ చెంగమ నాయుడు ఆధ్వర్యంలో నగరి నందు పశు ఆరోగ్య శిబిరాన్ని వెటర్నరీ ఏ డి రమణ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడుబెల్లంకొండ మురళి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఉపయోగించుకొని జీవ వైవిద్యాన్ని కాపాడుకుందామన్నారు. పశుపక్షాదుల సంరక్షణ, పశు ఉత్పాదకతను పెంపొందించుట, కోళ్ల పెంపకం, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే టీకాల విషయాలపై వివరించారు. క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశు యాజమాన్య పద్ధతులను వివరిస్తూ అనారోగ్యం గా ఉన్న పశు వు లకు ఆరోగ్య చికిత్స అంబులెన్సులను సద్వినియోగం చేసుకొని పశుసంపదను కాపాడుకోవాలని కోరారు. సర్పంచ్ నాగచంగమ నాయుడు మాట్లాడుతూ పశు సంరక్షణ కోసం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా పశుగ్రాసాలకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తున్నదని అన్నారు.పశువుల పాల ఉత్పత్తులతో రైతులు మెరుగైన జీవనాన్ని గడపాలన్నారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మునస్వామి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనలో ప్రభుత్వ పథకాల అమలను,వాటిని సక్రమంగా అర్హులకు అందించడంలో ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న కృషి అభినందనీయన్నారు. పశువుల సంరక్షణ కోసం అమలు చేస్తున్న గోకులాలను పార్టీలకు అతీతంగా అందించి , మునుపెన్నడు ఇవ్వనన్ని మిని గోకులాలను ఈ కూటమి ప్రభుత్వం లో అత్యధికంగా రైతులందరికీ మినీ గోకులాలను అందించిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నానికే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన మనుగడలను మెరుగుపరుచుకోవాలని ఆయన ప్రజలందరిని కోరారు.ఈ కార్యక్రమంలో భాకరాపేట వెటర్నరీ డాక్టర్ స్రవంతి టి సురేష్ బాబు ఆనంద్ రవీంద్ర గోపి నందు శివ సహదేవ రెడ్డి, జనసేన పార్టీ నాయకుడు జస్వంత్ వెంకటరత్నం చంద్రశేఖర్ రెడ్డి రత్న రమణ, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ తో వయోజనులలో అక్షర వెలుగులు నింపుదాం : యంపిడిఓ ఇందిర





రామచంద్రపురం: సమాజంలో వయోజనులైన నిరక్షరాశు లను ఉల్లాస్ కార్యక్రమంతో అక్షరాలు నేర్పి వారిలో అక్షర వెలుగులు నింపాలని ఎంపీడీవో ఇందిర అన్నారు. రామచంద్రా పురం మండలం వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘం సహాయకులకు వాలంటీర్ టీచర్స్ కు ఉల్లాస్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎంపిడిఓ ఇందిర మాట్లాడుతూ గ్రామాలలో ఇప్పటికే గుర్తించిన వయోజనులైన నిరక్ష్యరాసులు ను మీ కుటుంబ సభ్యులుగా భావించి వారికి ఫంక్షనల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యతను పూర్తి స్థాయిలో నేర్పించాలన్నరు.ఇందు కోసం ఉల్లాస్ కార్యక్రమంను రూపొందించినట్లు తెలిపారు.అనంతరం ఏపీఎం గురుమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత విలువైనది విద్య అని, దానిని పది మందికి అందించడం మనకు అందివచ్చిన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ఉల్లాస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం వాలంటీర్ టీచర్స్ కి శిక్షణా మాడ్యుల్స్ అందించారు.ఈ కార్యక్రమంలో సీసీ లు సుధాకర్,పార్వతమ్మ,అరుణ ఎం ఎస్ లీడర్లు, వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమానికే పశు వైద్య శిబిరాలు : ఎం తిరుమలరెడ్డి.

**బొప్పరాజు పల్లి లో పశు వైద్య శిబిరానికి అపూర్వ స్పందన.**



రామచంద్రపురం: పాడి రైతుల సంక్షేమానికే ప్రభుత్వం గ్రామాలలో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అనుపల్లి పంచాయతీ బొప్పరాజు పల్లి గ్రామంలో మండల పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో పశు సంరక్షణ కోసం పాడి రైతులకు గోకులం షెడ్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని వివరించారు. మొదట విడతగా యర్రవారిపాళ్యం, చిన్నగొట్టుగలు మండలాలతోపాటు,నారావారిపల్లి మెగా పైలెట్ ప్రాజెక్టు నందు రైతులకు గోకులం షెడ్లను మంజూరు చేశారని , రెండవ విడత రామచంద్రపురం మండలంలో కూడా పాడి రైతులందరికీ మినీ గోకులం షెడ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ ఉచిత పశువైద్య శిబిరాలు జనవరి 30వ తేదీ వరకు మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది, పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కుప్పం బాదూరు పశువైద్యాధికారి డాక్టర్ హేమ కుమార్ అన్నారు. పశు వైద్య శిబిరంలో 318 పాడిపశువులకు పిడెదలు నివారణ కోసం స్ప్రే చేయడం, 62 పాడి ఆవులకు ప్రథమ చికిత్స నిర్వహించి, కట్టు సమస్య ఉన్న 23 పాడి ఆవులకు టీకాలు వేసామన్నారు.150 సన్న జవాలకు నటుల నివారణ కోసం మందులు తాపించామన్నారు. 100 గొర్రెలు, మేకలు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి షీపాంక్స్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయ కిషోర్, కిరణ్ కుమార్, ఏపీవో హంస వేణి, టిడిపి నాయకులు చేకూరు జనార్ధన్ చౌదరి, పంతల వెంకటేష్ నాయుడు,సిద్దయ్య, ప్రకాష్, సోము, యోగ, నాగార్జున్, సర్పంచ్ గోవర్ధన్, విజయ్ కుమార్ రెడ్డి, జి మహేష్, కుమార్, బి కోటీశ్వర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్యాటరింగ్ అండ్ ఈవెంట్ రంగంలో ఎస్ ఆర్ తనదైన ముద్ర వేయాలి

**ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకాంక్ష -**

**ఎమ్మెల్యే చేతులమీదుగా ఎస్ ఆర్ క్యాటరింగ్ %డ% ఈవెంట్స్ ప్రారంభం**

**మదనపల్లె ప్రజలకు అనువైన బడ్జెట్లో ఈవెంట్ మరియు క్యాటరింగ్ చేయడమే మా ప్రత్యేకత**

**క్యాటరింగ్ %డ% ఈవెంట్స్ నిర్వహకులు ఎస్ ఆర్ షంషీర్ వెల్లడి**





మదనపల్లి, జనవరి 20, మనం న్యూస్ : క్యాటరింగ్ మరియు ఈవెంట్ రంగంలో ఎస్ ఆర్ షంషీర్ రాణించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకాంక్షించారు. సోమవారం కమ్మగడ్డ వీధిలో ఎస్ ఆర్ క్యాటరింగ్ %డ% ఈవెంట్ ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు షంషీర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. క్యాటరింగ్ మరియు ఈవెంట్ ప్రారంభించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు హాజరై షంషీర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

పసందైన రుచులకు సరైన వేదిక ఎస్ ఆర్ క్యాటరింగ్ అని సరైన సమయంలో అందించడమే కాకుండా వారికి అనుగుణంగా వడ్డించడం మా ప్రత్యేకత అని నిర్వహకులు షంషీర్ వెల్లడించారు. మా అభిమాన నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతులమీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా %వా=% క్యాటరింగ్ మరియు ఈవెంట్స్ ప్రత్యేకతలను వెల్లడించారు. సభలు, సమావేశాలు, మ్యారేజ్ ఫిక్షేషన్, పెళ్ళి, పుట్టిన రోజు వేడుకలు, ఆత్మీయ మిత్రుల కలయిక... ఇలా ఎలాంటి వేడుక అయిన కనువిందు చేసే విధంగా డెకరేషన్ చేయడం, అతిధులు అబ్బురపడే విధంగా ఆహ్వానం, సుందరమైన అలంకరణ... ఇలా ఎన్నో ఆకర్షణీయమైన వేడుకలకు ఎస్ ఆర్ ఈవెంట్ అనువైన బడ్జెట్లో చేయడం జరుగుతుందన్నారు. మదనపల్లె వాసులు ఎస్ ఆర్ క్యాటరింగ్ మరియు ఈవెంట్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రుయా ఆసుపత్రిలో వెల్నెస్ సెంటర్ ప్రారంభం







నూతనంగా వెలనెస్ సెంటర్ ను ప్రారంభించిన ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఎ చంద్రశేఖరన్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్నెస్ సెంటర్ అనేది ఆరోగ్యం మరియు వెల్నెస్కు సమగ్ర విధానాన్ని అందించే సౌకర్యం, ఇది నివారణ, విద్య మరియు సమగ్ర సంరక్షణపై దృష్టి సారిస్తుంది. వెల్నెస్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను అనేక కోణాల నుండి అర్థం చేసుకోవచ్చు:

శారీరక ఆరోగ్య ప్రయోజనాలు నివారణ సంరక్షణ: వెల్నెస్ సెంటర్లు సంభావ్య ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడానికి క్రమం తప్పకుండా తనిఖీలు, స్క్రీనింగ్లు మరియు ఆరోగ్య అంచనాలను అందిస్తాయి. దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ: మధుమేహం, రక్తపోటు మరియు ఊబకాయం వంటి దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడానికి అవి మార్గదర్శకత్వం మరియు మద్దతును మరియు వ్యాయామం: శారీరక శ్రమ మరియు మొత్తం శ్రేయస్సును ప్రోత్సహించడానికి వెల్నెస్ సెంటర్లు తరచుగా ఫిట్నెస్ తరగతులు, వ్యక్తిగత శిక్షణ మరియు వ్యాయామ కార్యక్రమాలను కలిగి ఉంటాయి.మానసిక మరియు భావోద్వేగ ప్రయోజనాలు ఒత్తిడి నిర్వహణ: వెల్నెస్ సెంటర్లు ధ్యానం, యోగా మరియు మైండ్ఫుల్నెస్ ప్రోగ్రామ్ల వంటి ఒత్తిడిని తగ్గించే కార్యకలాపాలను అందిస్తాయి. మానసిక ఆరోగ్య మద్దతు: ఆందోళన, నిరాశ మరియు గాయం వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు వారు కౌన్సెలింగ్, చికిత్స మరియు మద్దతు సమూహాలను అందిస్తారు. భావోద్వేగ శ్రేయస్సు: వెల్నెస్ కేంద్రాలు సమాజం మరియు అనుసంధాన భావనను పెంపొందిస్తాయి, వ్యక్తులు బలమైన సంబంధాలను మరియు సామాజిక మద్దతు నెట్వర్క్లను నిర్మించుకోవడానికి సహాయపడతాయి అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ, ఈ వెల్నెస్ క్లినిక్ ప్రతి సోమ బుధవారాల్లో సామాజిక వైద్య విభాగ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తదుపరి వారం రోజుల్లో డైటీషియన్, ఆరోగ్య కౌన్సిలర్లు ప్రతిరోజు అందుబాటులో ఉంటారని తెలిపారు. సంపూర్ణ మరియు సమగ్ర ప్రయోజనాలు ప్రత్యామ్నాయ చికిత్సలు: వెల్నెస్ కేంద్రాలు సాంప్రదాయ వైద్య సంరక్షణను పూర్తి చేయడానికి అక్యుపంక్చర్, మసాజ్ మరియు మూలికా ఔషధం వంటి ప్రత్యామ్నాయ చికిత్సలను అందించవచ్చు. పోషకాహారం మరియు వెల్నెస్: అవి ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాహారం మరియు జీవనశైలి అలవాట్లపై విద్య మరియు మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి. మనస్సు-శరీర సంబంధం: వెల్నెస్ కేంద్రాలు శారీరక, భావోద్వేగ మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యం యొక్క పరస్పర అనుసంధానాన్ని నొక్కి చెబుతాయి, శ్రేయస్సుకు సమగ్ర విధానాన్ని ప్రోత్సహిస్తాయి కమ్యూనిటీ మరియు సామాజిక ప్రయోజనాలు

కమ్యూనిటీ నిశ్చితార్థం: వెల్నెస్ కేంద్రాలు తరచుగా వర్క్షాప్లు, సెమినార్లు మరియు కమ్యూనిటీ నిశ్చితార్థం మరియు సామాజిక సంబంధాన్ని పెంపొందించే ఈవెంట్లను నిర్వహిస్తాయి.

సహాయ సమూహాలు: వ్యక్తులు తమ అనుభవాలను పంచుకోవడానికి, మద్దతు పొందడానికి మరియు ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్న ఇతరులతో కనెక్ట్ అవ్వడానికి అవి సురక్షితమైన స్థలాన్ని అందిస్తాయి.

ఆరోగ్య విద్య: వెల్నెస్ కేంద్రాలు ఆరోగ్య అక్షరాస్యతను ప్రోత్సహించడానికి మరియు వ్యక్తులు వారి ఆరోగ్యాన్ని బాధ్యత వహించడానికి అధికారం ఇవ్వడానికి విద్యా కార్యక్రమాలు మరియు వనరులను అందిస్తాయి.

ఆర్థిక ప్రయోజనాలు తగ్గిన ఆరోగ్య సంరక్షణ ఖర్చులు: నివారణ మరియు ముందస్తు జోక్యంపై దృష్టి పెట్టడం ద్వారా, వెల్నెస్ కేంద్రాలు దీర్ఘకాలంలో ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడంలో సహాయపడతాయి. పెరిగిన ఉత్పాదకత: ఆరోగ్యకరమైన మరియు మంచి శ్రామిక శక్తి మరింత ఉత్పాదకత, సమర్థవంతమైనది మరియు పని మరియు జీవిత డిమాండ్లను నిర్వహించడానికి బాగా సన్నద్ధమవుతుంది. ఉద్యోగ సృష్టి మరియు ఆర్థిక వృద్ధి: వెల్నెస్ కేంద్రాలు ఉద్యోగాలను సృష్టించగలవు, స్థానిక ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజపరచగలవు మరియు ఆరోగ్య సంరక్షణ పరిశ్రమ వృద్ధికి దోహదపడతాయి.సంక్షిప్తంగా, వెల్నెస్ కేంద్రాలు మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించడంలో, వ్యక్తులు మరియు సమాజాల శారీరక, భావోద్వేగ మరియు సామాజిక అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్య విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకళ,డాక్టర్ కృష్ణా కుమారి, డాక్టర్ సుబ్బు లక్ష్మి,సి ఎస్ ఆర్ మ్ ఓ, డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డాక్టర్ హరి కృష్ణ ఏఆర్ఎంఓ, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసిన్ సెంటర్‌ను ఏర్పాటు





## లీసెస్టర్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కుదుర్చుకున్న అపోలో విశ్వవిద్యాలయం మరియు అపోలో హాస్పిటల్స్

ఇండియా, జనవరి 20, 2025: ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులో ఉన్న అపోలో విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసిన్ సెంటర్ (%జణనూవీ%)ను ఏర్పాటుచేయడానికి అపోలో విశ్వవిద్యాలయం, అపోలో హాస్పిటల్స్ మరియు లీసెస్టర్ విశ్వవిద్యాలయం భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. డిజిటల్ హెల్త్ మరియు ప్రెసిషన్ మెడిసిన్ కోసం ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఈ అధునాతన పరిశోధనా కేంద్రం రెండు సంస్థల నైపుణ్యం మరియు వనరులను ఒకే చోటకు తీసుకురానుంది. %జణనూవీ% సెంటర్ భారతదేశంలోని చిత్తూరు కేంద్రంగా ఉంటుంది. లీసెస్టర్ విశ్వవిద్యాలయంలోని కేంద్రం లీసెస్టర్‌లోని గ్లెన్‌ఫీల్డ్ హాస్పిటల్‌లోని %దీఎఖీ% కార్డియోవాస్కులర్ రీసెర్చ్ సెంటర్‌లో ఉండనుంది.

ఈ కేంద్రం యొక్క సహ-డైరెక్టర్లుగా లీసెస్టర్ విశ్వవిద్యాలయంలో కార్డియాలజీ ప్రొఫెసర్, ప్రొఫెసర్ సర్ నీలేష్ జె సమాని మరియు అపోలో విశ్వవిద్యాలయంలోని అనుబంధ ఫ్యాకల్టీ, అపోలో హాస్పిటల్స్ చీఫ్ మెడికల్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ డాక్టర్ సుజోయ్ కర్ ఉంటారు.

ఈ %జణనూవీ%ను అపోలో యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి ఈ రోజు లీసెస్టర్ విశ్వవిద్యాలయం మరియు అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల సమక్షంలో ప్రారంభించారు. నేటి నుంచి పూర్తిగా పనిచేయనున్న ఈ కేంద్రం, ఆరోగ్య సంరక్షణ డేటాను క్రమం తప్పకుండా సేకరించడానికి అధునాతన విశ్లేషణాత్మక విధానాలను ఉపయోగించి విప్లవాత్మక డిజిటల్ మరియు వ్యక్తిగతీకరించిన పరిష్కారాలను అభివృద్ధి చేయడం ద్వారా రోగి సంరక్షణలో విప్లవాత్మక మార్పులు చేయడంపై దృష్టి పెడుతుంది.

%జణనూవీ% ప్రారంభం గురించి డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి మాట్లాడుతూ , "అపోలో యూనివర్సిటీలో, మేము ఎల్లప్పుడూ ఆరోగ్యానికి అనుకూలంగా ఉన్నాము. సెంటర్ ఫర్ డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసిన్ (%జణనూవీ%) ఆ నమ్మకం పై ప్రధానంగా ఆధారపడి రూపుదిద్దుకుంది. %జణనూవీ%తో, తీవ్రమైన మరియు దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితులకు తగినట్లుగా వ్యాధి అంచనా, నివారణ, రోగ నిర్ధారణ మరియు నిర్వహణను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సంరక్షణ డెలివరీని మార్చాలని మేము కోరుకుంటున్నాము మరియు ప్రపంచ ఆరోగ్య సంరక్షణను తీవ్రంగా ప్రభావితం చేయడానికి కట్టుబడి ఉన్నాము. ఈ తరహా పురోగతులు ప్రపంచవ్యాప్తంగా రోగులకు ప్రయోజనం చేకూరుస్తాయని మరియు వ్యక్తిగతీకరించిన , డేటా-ఆధారిత వైద్యం యొక్క భవిష్యత్తును రూపొందిస్తాయని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను . లీసెస్టర్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో నా జన్మస్థలంలో ఈ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించినందుకు నేను సంతోషంగా ఉన్నాను" అని అన్నారు.

ఈ భాగస్వామ్యం మరియు దాని పరివర్తనాత్మక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లే సామర్థ్యాన్ని గురించి అపోలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్ భట్ చర్చించారు. ఆయన మాట్లాడుతూ , " ఆవిష్కరణ మరియు సహకారం ద్వారా ఆరోగ్య సంరక్షణను విప్లవాత్మకంగా మార్చాలనే అపోలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతలో ఒక గొప్ప ముందడుగును సెంటర్ ఫర్ డిజిటల్ హెల్త్ అండ్ ప్రెసిషన్ మెడిసిన్ ప్రారంభం సూచిస్తుంది. అధునాతన సాంకేతికతతో అత్యాధునిక వైద్య పరిశోధనను మిళితం చేయటం ద్వారా, రోగి సంరక్షణను పునర్నిర్వచించడం మరియు ప్రెసిషన్ వైద్యం కోసం ప్రపంచ ప్రమాణాన్ని సృష్టించడం ఈ కేంద్రం లక్ష్యం . లీసెస్టర్ విశ్వవిద్యాలయంతో ఈ భాగస్వామ్యం మా విద్యా మరియు పరిశోధన సామర్థ్యాలను బలోపేతం చేస్తుంది. కొత్త విద్యా ప్రమాణాలను సృష్టించడానికి, పరివర్తనాత్మక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుంది" అని అన్నారు.

జణనూవీ% ప్రారంభంపై లీసెస్టర్ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు మరియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిషాన్ కనగరాజా మాట్లాడుతూ : "ఈ కేంద్రం ఏర్పాటు చేయటం ద్వారా, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణను నిర్మించడానికి లీసెస్టర్ మరియు అపోలో కు వీలు కల్పిస్తుంది, ఇది భారతదేశం మరియు యుకె లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా జీవితాలను మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

రెండు సంస్థల ప్రపంచ-ప్రసిద్ధి చెందిన నైపుణ్యాన్ని మిళితం చేయటం ద్వారా , ఆరోగ్యంలో అతిపెద్ద సవాళ్లను పరిష్కరించడానికి కొత్త మరియు విప్లవాత్మక మార్గాలను కనుగొనగలము. యుకె మరియు భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ సేవలలో ప్రస్తుత , భవిష్యత్తులో నిపుణుల కొరత సమస్యను పరిష్కరించడానికి రూపొందించిన అత్యాధునిక డిగ్రీ కార్యక్రమాలను అందించడానికి సైతం మేము చర్యలు తీసుకుంటున్నాము" అని అన్నారు.

### కేంద్రం యొక్క లక్ష్యం

ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లతో కూడిన సంస్థలు పట్ల విస్తృతమైన అవగాహన ద్వారా కేంద్రం యొక్క ప్రత్యేక బలం ఆధారపడి ఉంది. అపోలో విశ్వవిద్యాలయం మరియు లీసెస్టర్ విశ్వవిద్యాలయం యొక్క నైపుణ్యం మరియు వనరులను మిళితం చేయటం తో పాటుగా ఇరు వైపులా అందుబాటులో ఉన్న వనరులను సురక్షితంగా ఉపయోగించడం ద్వారా, కేంద్రం తన ప్రారంభ పరిశోధన ప్రయత్నాలను - ప్రత్యేకంగా కాకపోయినా - భాగస్వామ్య బలాల రంగాల వైపు మళ్ళిస్తుంది: వాటిలో హృదయ సంబంధ వ్యాధులు మరియు సంరక్షణ, తీవ్రమైన మరియు అత్యవసర వైద్యం మరియు పలు -అనారోగ్యంలు - ముఖ్యంగా వృద్ధాప్య జనాభా మరియు బహుళ అనారోగ్య పరిస్థితులతో నివసిస్తున్న వ్యక్తులు వంటి విభాగాలలో వుండనున్నాయి.

ఈ కేంద్రం అపోలో విశ్వవిద్యాలయం యొక్క పర్యావరణ వ్యవస్థలో కీలకమైన పరిశోధనా కేంద్రంగా పనిచేస్తుంది, ప్రెసిషన్ మెడిసిన్ మరియు డిజిటల్ హెల్త్‌లో సహకార ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళుతుంది. ఈ ఉమ్మడి కేంద్రం మరింత పరిశోధనా నైపుణ్యాన్ని మరియు ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణ మరియు రోగి సంరక్షణకు అర్థవంతమైన సహకారాలను అందించాలని కోరుకుంటుంది.

టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (%ఒఎజు%) యొక్క యుకె యొక్క రీసెర్చ్ ఎక్సలెన్స్ ఫ్రేమ్‌వర్క్ (%=జుఖీ%) 2021 విశ్లేషణలో లీసెస్టర్ విశ్వవిద్యాలయంలో క్లినికల్ మెడిసిన్ పరిశోధన సంయుక్తంగా 2వ స్థానంలో నిలిచింది.

### అపోలో విశ్వవిద్యాలయం - లీసెస్టర్ విశ్వవిద్యాలయం కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి

అదనంగా, సెప్టెంబర్ 2025 నుండి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ మరియు ఇన్ఫర్మేషన్ ఇంజనీరింగ్ , బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాలలో నాణ్యమైన అంతర్జాతీయ విద్య కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి రూపొందించబడిన మూడు సహకార అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అపోలో విశ్వవిద్యాలయం ప్రవేశపెడుతుంది. ఈ తరహా కార్యక్రమాలలో భాగంగా, విద్యార్థులు భారతదేశంలోని అపోలో విశ్వవిద్యాలయంలో వారి అధ్యయనాల యొక్క మొదటి రెండు సంవత్సరాలు పూర్తి చేసి, ఆ తరువాత ప్రోగ్రామ్ యొక్క చివరి సంవత్సరం అధ్యయనం కోసం యుకె లోని లీసెస్టర్ విశ్వవిద్యాలయానికి చేరుకుంటారు.

అదనంగా, లీసెస్టర్ విశ్వవిద్యాలయంలో నాలుగు ఆరోగ్య సంరక్షణ-కేంద్రీకృత మాస్టర్స్ ప్రోగ్రామ్‌లు అందించబడతాయి. ఈ కార్యక్రమాలు ప్రత్యేక సామర్థ్యాలతో ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తాయి. అపోలో హాస్పిటల్స్, లీసెస్టర్ విశ్వవిద్యాలయం, ఎన్హెచ్ఎస్ ఇంగ్లాండ్ మరియు బాపిఒ ( %దీూఖాxూ%) శిక్షణ అకాడమీ (%దీూూ%) సంయుక్తంగా అభివృద్ధి చేసిన మరిన్ని స్పెషాలిటీ మెడిసిన్ ప్రోగ్రామ్‌లు విద్యార్థులకు యుకె లో శిక్షణ, ప్రత్యేకత మరియు సాధన చేయడానికి విభిన్న మార్గాలను అందిస్తాయి.

### ఇప్పటివరకు, అపోలో విశ్వవిద్యాలయం - లీసెస్టర్ విశ్వవిద్యాలయం భాగస్వామ్యం

భారతదేశం మరియు యుకె మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించాలనే ఉమ్మడి లక్ష్యాలను సాధించటానికి మరియు ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ , డేటా సైన్స్‌లో సహకార విద్య , పరిశోధన కార్యక్రమాలను అన్వేషించడానికి జూన్ 2023లో ఒక విస్తృతమైన అవగాహన ఒప్పందంపై సంతకం చేయబడింది.

# ఏనుగ బాధితులను నష్టపరిహారంతో ఆదుకోవాలి...

**పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**



చిన్నగొట్టిగల్లు జనవరి 20మనం న్యూస్: ఏనుగుల దాడులలో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బాకరాపేట శ్యామల రేంజ్ అటవీ శాఖ అధికారి వెంకటరమణకు అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో కుటుంబ శ్రేణులు రైతులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బెల్లంకొండ మురళి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు మూడు నెలలుగా ఏనుగులు గుంపు బీభత్సం చేసి రైతు పంటలను నాశనం చేశాయని అన్నారు. అప్పో సప్పో చేసి పంటలను పండించుకుంటున్న రైతులకు ఏనుగుల దాడులతో అప్పులే మిగిలి నిస్సహాయ స్థితిలో కి వెళ్లిపోయారని ఆయన తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ఏనుగుల దాడులలో నష్టపోయిన వరి పంట రైతులకు ఎకరాకి లక్ష రూపాయలు టమోటా ఇతరత్రా పంటలకు రెండు లక్షల రూపాయలను నష్టపరిహారంగా ప్రభుత్వం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. నారావారిపల్లి ఉపసర్పంచ్ రాకేష్ కుమార్ ఏనుగుల దాడులలో మరణించడం తమను ఎంతగానో తీవ్రంగా కలచివేసిందన్నారు.వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. ఏనుగుల దాడులలో నష్టపోయిన ప్రతి కుటుంబాన్నికి నష్టపరిహారం అందించాలని ఆ దిశగా అధికారులు చేపట్టాల్సిన చర్యలు వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ నాగచంగమ నాయుడు మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం,మునిస్వామి నాయుడు,నాగిరెడ్డి,రవీంద్ర రెడ్డి వెంకటరత్నం హరినాథ్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి చంద్రారెడ్డి ముని రామయ్య రత్న,రాధా పార్టీ

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన గోడపత్రికలను

# ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి..




(చిత్తూరు, జనవరి 20 మనం న్యూస్): ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరితో కలసి ఆవిష్కరించారు.

సోమవారం జిల్లా సచివాలయం నూతన గ్రీవెన్స్ హాలు నందు 20.01.2025 నుండి 31.01.2025 వరకు నిర్వహించు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు.

పశు ఆరోగ్య శిబిరాలు 20-01-2025 నుండి 31-01-2025 వరకు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్రంలోని పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తుంది. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి మరియు ఆర్థిక అండను కలగచేయడానికి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. పశుసంవర్ధక సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడానికి 20-01-2025 నుండి 31-01-2025 వరకు అన్ని గ్రామలలో పశు ఆరోగ్య శిబిరాలు మరియు అవగాహన సదస్సులు నిర్వహించబడునని. ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పశు వైద్యులచే పరీక్షించి ఉచితంగా వైద్యం అందించబడును. తేలికపాటి శస్త్ర చికిత్సలు నిర్వహించబడును. ఎదకు రాని, చూలు కట్టని మరియు ఇతర గర్భకోశవ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించబడును. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టరు హిమ వంశీ, డిఆర్ఓ మోహన్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్







(చిత్తూరు, జనవరి 20,మనం న్యూస్) : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరామర్శించారు. సోమవారం న్యూకయనికట్టు వీధిలో నివాసముండే కార్యకర్తలు ధనలక్ష్మి, మురళీలను వారి గృహాలకెళ్ళి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే కయనికట్టు వీధిలో ఏర్పాటుచేసిన ఎస్వీ పెరాలసిస్ క్లినిక్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు వసంత కుమార్, ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.-



## గోల్తో కిరీటం కైవసం

**మిత్ర ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తాం**

**మిస్ గ్లోబల్ ఏషియన్ 2025 విన్నర్ చిన్నతంబు భావనారెడ్డి**

తిరుపతి జిల్లా , చంద్రగిరి ప్రాంతం పాతగుంట గ్రామంలో పుట్టి .. చిన్ననాటి నుండి ఓ గోల్ పెట్టుకుని .. నేడు మిస్ గ్లోబల్ ఏషియా 2025 విజేతగా నిలిచాలని.. తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం చినతంబు భావన రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏషియా కిరీటాన్ని కైవసం చేసుకున్న భావన.. తండ్రి గోపికృష్ణ , గురు సమానురాలు అర్పితాదేవి మరియు కుటుంబ సభ్యులతో కలిసి మీడియా ముందు భావన మాట్లాడుతూ... ఎవ్వరైనా చిన్ననాటి నుంచే ఒక గోల్ ను పెట్టుకుని.. ముందుకు నడిస్తే.. కష్టే ఫలే సిద్ధాంతం తో తారా స్థాయికి చేరుకుంటారని భావన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 2023లో మొదటిసారి ఒక ఛాలెంజ్లా మిస్ ఇండియా ఐకాన్ దివా విజేతగా కిరీటాన్ని కైవసం చేసుకున్నానని గతాన్ని గుర్తు చేసుకున్నారు. తాను స్థాపించిన మిత్ర ఫౌండేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా తిరిగి సేవలందిస్తానన్నారు. దీనికోసం సీఎం చంద్రబాబు , ఉప సీఎం పవన్ కళ్యాణ్ లను కలుస్తానని తెలియజేశారు.

## ముందు కులగణన.. తరువాతే వర్గీకరణ

**దళిత సంక్షేమ సేవా సంఘం**



కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన చేసిన తరువాతే వర్గీకరణ చేయాలంటూ.. దళిత సంక్షేమ సేవా సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో సోమవారం మీడియా ముందు ఆంజనేయులు , గోపాలయ్య , గోపి , దేవేంద్ర తదితరులతో కలిసి చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధి కొరకే ఉపయోగించాలన్నారు. అలాగే బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈనెల 21న చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో జరుగు ఎస్సీ ఎస్టీ ఏకసభ్య కమిషన్ హాజరు కావాలని కోరారు.

## ఐరాల కళాశాలలో నందనవనం

**ఉద్యానవనంలో... విద్యా కుసుమాలు**

**పచ్చదనం పెంపొందించడమే రెడ్డి రామరాజు లక్ష్యం**



రల జనవరి 20 మనం న్యూస్.కళాశాల ప్రాంగణం నందనవనాన్ని తలపిస్తోంది. ఐరాల జూనియర్ కళాశాల ఒకప్పుడు ఎలా ఉండేదో తెలియదు గాని ప్రస్తుతం మాత్రం పచ్చదనం

పరిడవిల్లుతోంది. ఈ కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి రామరాజు గత ఆరు సంవత్సరాల నుంచి ఈ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు విద్యాబోధన ఎంత అవసరమో అంతకంటే పరిసరాల పరిశుభ్రత అంత ఎక్కువ అని నిరూపించిన ఘనత ఈ కళాశాలలో స్పష్టంగా కనిపిస్తుంది. కళాశాల ప్రాంగణంలోకి అడుగుపెడితే పచ్చని పరిశుభ్రత వాతావరణం ఆకట్టుకుంటుంది. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ ప్రాంతానికి సందర్శిస్తే మరో కళాశాలకు వెళ్లాలని ఆలోచన కూడా రాకూడదని లక్ష్యంతో అందమైన గార్డెన్ ఏర్పాటు చేస్తున్నామని ప్రిన్సిపాల్ రెడ్డి రామరాజు పేర్కొన్నారు. నేటి యాంత్రిక యుగంలో మనిషి జీవితం కలుషితమై పోకుండా పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రిన్సిపాల్ రెడ్డి రామరాజు పేర్కొన్నారు. 2023-2024, 2024-2025 ఫలితాలు లో జిల్లాలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాము అని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు అందరి కృషి వలన పచ్చదనం రూపొందించు కున్నాము. ఎన్ ఎస్ ఎస్ పి ఓ విజయ్ కుమార్ కి మరియు వాలంటీర్స్ కు అభినందనలు తెలియజేశారు.

## మెకానిక్ల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి

**అసోసియేషన్ అధ్యక్షుడు మునిరెడ్డి**



తిరుపతి జనవరి 20 మనం న్యూస్ : మెకానిక్ సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తిరుపతి టూవీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి అన్నారు . సోమవారం గాంధీ భవన్ ఆవరణలో అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పాటు నుంచి ప్రతి సభ్యుడికి అన్ని విధాల అండగా నిలుస్తూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మెకానిక్లతో పాటు వారి కుటుంబాలకు భరోసా అనేక కార్యక్రమాలు చేపడుతూ చేయూతనివ్వడం జరుగుతోందన్నారు. ఇప్పటికే మెకానిక్లకు ఇన్సూరెన్స్, ఆధునిక టెక్నాలజీ నేపథ్యంలో వృత్తిలో సమగ్రమైన నైపుణ్యాలను అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ప్రతి మెకానిక్ తో పాటు వారి కుటుంబ సభ్యులు ఇఎస్ఐ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని. ఈమేరకు సంబంధిత అధికారులతో చర్చించి వైద్య సేవలు కల్పించే దశగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. సభ్యులందరూ అసోసియేషన్కు దోహదపడుతూ తద్వారా మరిన్ని సంక్షేమ ఫలాలను అందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లివర్ సమస్యతో బాధపడుతున్న చంద్రగిరికి చెందిన మెకానిక్ ఫణికి, కిడ్నీ సమస్య కారణంగా అనారోగ్యం బారిన పడిన చిన్నగొట్టిగల్లుకు చెందిన మెకానిక్ మస్తాన్ రూ.10 వేలు చొప్పున మొత్తం 20 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జలంధర్, గౌరవాధ్యక్షుడు లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు ప్రభు, కోశాధికారి బాబు, సహాయ కార్యదర్శి గురునాథ్ ఆచారి, కమిటీ ఇన్చార్జ్ సోమశేఖర్, కేశవ, పాపయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## పనపాకంలో పశుఆరోగ్య వైద్య శిబిరం




చంద్రగిరి జనవరి 20 మనం న్యూస్: పాడి పశువులలో నూలి పురుగులు నివారణ,బొబ్బల అమ్మోరు నివారణకోసం పనపాకంలో పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం పసువైద్యాదికారులచే వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి సుమారు వందమంది రైతులు పాడి పశువులను వైద్య పరీక్షల కోసం తీసుకొచ్చి ఆరోగ్య పరీక్షలను పరీక్షించుకున్నారు.వైద్య శిబిరంలో పశువులకు నులి పురుగుల నివారణకోసంం లేక దూడలకు పెరుగు మందు,పాడి ఆవులకు బొబ్బల అమ్మోరు, పిడుదలు, దోమలు, నివారణ కోసం మందులను స్ప్రే చేశారు.వైద్య శిబిరం ఉద్దేశించి చంద్రగిరి మండల వైస్ ఎంపీపీ పనపాకం ఎంపిటిసి బొజ్జావెంకట రత్నం మాట్లాడుతూ పశువులకు వాతావరణ పరిస్థితుల వలన నులి పురుగుల, బొబ్బలమ్మోరు,ఈ సీజన్లో వస్తాయని వీటిని నివారణ కోసం రైతులు ఎప్పటికప్పుడు పశువైద్యాధికారుల సూచనలు సలహాలను పాటించాలని అన్నారు. తద్వారా పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు.డాక్టర్ల సూచన మేరకు ఎప్పటికప్పుడు పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవడంతో పాడి ఆవులు పాలును అధికంగా ఇస్తాయన్నారు. వైద్య శిబిరంలో సుమారు 150 పశువులకు వైద్య పరీక్ష చేశారు.ఇలాంటి ఆరోగ్య వైద్య శిబిరాన్ని పంచాయతీలోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తే రైతులు తమ పశువులను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.పశువులలోని నత్తల నివారణ కోసం పెరుగుమందును, అదేవిధంగా బొబ్బలమ్మోరు, పిడుదులు, దోమలునివారణ కోసం పశువులకు మందులను స్ప్రే చేశారు.ఈ కార్యక్రమంలో కల్ రోడ్డు పల్లె పశు వైద్యాదికారి డాక్టర్ కీర్తి, ముంగిలిపట్టు జూనియర్ పశువైద్యా ధికారి లక్ష్మి, పనపాకం వెటర్నరీ అసిస్టెంట్ ఊర్మిళ, పేరాసిబ్బంది రామ్మూర్తి,స్థానిక నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు సస్పెన్షన్: డిపిఓ శ్రీధర్ రెడ్డి

నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు జిల్లాలోని ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఆనంద్ సోమవారం సస్పెన్షన్ చేసినట్టు జిల్లా పంచాయతీ అధికారి ఎల్. శ్రీధర్ రెడ్డి తెలిపారు. బోగోలు మండలం సి ఆర్ పాలెం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ గతంలో కొడవలూరు మండలం రేగడిచిలుక పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన కాలంలో పంచాయతీ నిధులు 1,008, 104 అభ్యంతరకరంగా ఖర్చు చేసినందుకు, విడవలూరు మండలం చౌకిచర్ల పంచాయతీ కార్యదర్శి బి. మధుసూదన్ కొడవలూరు మండలం పెమ్మరెడ్డి పాలెం లో పని చేసినప్పుడు 5,04,093 రూపాయల పంచాయతీ నిధులు అభ్యంతరకరంగా ఖర్చు చేసినందుకు, దగదర్తి మండలం తడకలూరు కార్యదర్శి పి . శ్రీకాంత్ కొడవలూరు మండలం పెమ్మ రెడ్డి పాలెం పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన సమయంలో ఆ పంచాయతీ నిధులు 24,800 రూపాయలు దుర్వినియోగం చేసినందుకు విచారించి వీరిపై తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఆనంద్ సస్పెండ్ చేసినట్లు డిపిఓ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## నగర డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సింధు ప్రియ



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు నగర డిఎస్పీగా పి.సింధు ప్రియ సోమవారం టౌన్ డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా యస్ పి జి. కృష్ణ కాంత్ ని కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## సంఘంలో ఇంటింటా అనుమానిత మచ్చల గుర్తింపు సర్వే కార్యక్రమం



జనవరి 20,మనం న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు సోమవారం ఇంటింటా అనుమానిత మచ్చల గుర్తింపు సర్వే కార్యక్రమము ప్రారంభమైనది సంఘం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల అన్ని గ్రామాలలో ఈ సర్వే మొదలైంది. ఆశా వాలంటరీ ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్క వ్యక్తి శరీరం పరీక్ష చేసి అనుమానిత మచ్చలు ఉన్న ఎడల ప్రాథమిక ఆరోగ్యమునకు రెఫర్ చేస్తారని, అక్కడ డాక్టర్ పరీక్షించి ఇది ప్రమాదకరమైన మచ్చ (కుష్టు) అయితే గుర్తించి ఆరు నెలలు కానీ లేదా సంవత్సరం గానిట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది అని వైద్యులు తెలిపారు కుష్టువ్యాధి అని త్వరగా గుర్తిస్తే అంగవైకల్యాన్ని అరికట్టవచ్చుఇలా 14 రోజులు సర్వే చేసి అనుమానిత కేసులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మైపాడు బీచ్ గురించి జిల్లా కలెక్టర్ కు



## వినతి పత్రం అందజేసిన కైలాసం, పలువురు

ఇందుకూరుపేట, జనవరి 20,మనం న్యూస్: సోమవారం ఇందుకూరుపేట భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి జిల్లా కలెక్టర్ ని కలసి మైపాడు బీచ్ గురించి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.గాంధీ, సతీష్ రెడ్డి,అవినాష్ రెడ్డి, నెల్లూరు శ్రీనివాసులు, చేవూరు వెంకట్రావు, చేవూరు భాస్కర్ రావు, మురళి, వాకాటి ప్రసాద్, అతిపాటి శరత్, నెల్లూరు వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి, సతీష్ రెడ్డిలకు ఘన సన్మానం శ్రీవారి చిత్రపటం అందజేత



బుచ్చిరెడ్డిపాలెం, జనవరి 20,మనం న్యూస్: రెండవసారి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు టంగుటూరు. మల్లారెడ్డిని మరియు బుచ్చిరెడ్డిపాళెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన చెర్లో సతీష్ రెడ్డిని బుచ్చి లోని పార్టీ కార్యాలయం నందు నగర పంచాయతీ కౌన్సిలర్లు షేక్ షాహుల్, ప్రమీలమ్మ ,అనంతమ్మ , మోర్ల జయంతి , షేక్ షకీల బేగం ,యానాది రెడ్డి ,మల్లారెడ్డి , మరియు వైస్సార్సీపీ నాయకులు షేక్ బాబు , కంటా ప్రసాద్ రావు పూలమాలవేసి శాలువా కప్పి సన్మానం చేసి శ్రీవారి చిత్రపటాలని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు సస్పెన్షన్: డిపిఓ శ్రీధర్ రెడ్డి

నెల్లూరు, మనం న్యూస్ : నెల్లూరు జిల్లాలోని ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఆనంద్ సోమవారం సస్పెన్షన్ చేసినట్టు జిల్లా పంచాయతీ అధికారి ఎల్. శ్రీధర్ రెడ్డి తెలిపారు. బోగోలు మండలం సి ఆర్ పాలెం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ గతంలో కొడవలూరు మండలం రేగడిచిలుక పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన కాలంలో పంచాయతీ నిధులు 1,008, 104 అభ్యంతరకరంగా ఖర్చు చేసినందుకు, విడవలూరు మండలం చౌకిచర్ల పంచాయతీ కార్యదర్శి బి. మధుసూదన్ కొడవలూరు మండలం పెమ్మరెడ్డి పాలెం లో పని చేసినప్పుడు 5,04,093 రూపాయల పంచాయతీ నిధులు అభ్యంతరకరంగా ఖర్చు చేసినందుకు, దగదర్తి మండలం తడకలూరు కార్యదర్శి పి . శ్రీకాంత్ కొడవలూరు మండలం పెమ్మ రెడ్డి పాలెం పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన సమయంలో ఆ పంచాయతీ నిధులు 24,800 రూపాయలు దుర్వినియోగం చేసినందుకు విచారించి వీరిపై తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఆనంద్ సస్పెండ్ చేసినట్లు డిపిఓ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## లోకేష్ బాబు సమర్ధవంతమైన నాయకుడు

(మొదటి పేజీ తరువాయి)

నిలబడ్డాడని తెలిపారు. అవినీతి పరుల ఆట కట్టించటానికి, అవినీతి మయమైన అధికారుల భరతం పట్టడానికి, అవినీతి ఊభిలో కూరుకుపోయిన నాయకుల నిగ్గు తేల్చటానికి ఎర్ర సిరాతో ఎరుపు రంగు పుస్తకాన్ని (రెడ్ బుక్) ని రచించిన శిల్పకారుడు అన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు మరియు వారి యొక్క కుటుంబాలు రోడ్డున పడకూడదని వారి కోసం అదేవిధంగా వారి యొక్క కుటుంబ సంక్షేమం కోసం యునైటెడ్ ఇండియా మరియు ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ తో సంప్రదించి కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ ఏర్పాటు చేశారు అని కొనియాడారు. పార్టీకోసం, కార్యకర్తల భవిషత్ కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న లోకేష్ బాబుని డిప్యూటీ సి.ఎం చేయాలని కోరుకుంటున్నాము అని తెలియజేశారు.

# వార్డుల్లో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికే పెద్ద పీట...

**ఎమ్మెల్యే షాజహాన్ భాష హామీ...**



మదనపల్లి జనవరి 20,మనం న్యూస్. సంవత్సరాలు గా మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మారుమూల కాలనీలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష సోమవారం పర్యటించారు... బసినికొండ పంచాయితీ డ్రైవర్స్ కాలనీలో స్థానికంగా స్థల వివాదంలో బయట వ్యక్తుల ప్రమేయం ఉండరాదని సూచించారు.. స్థానికుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు డ్రైవర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఇప్పించేందుకు అధికారులకు సూచిస్తానని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు.. తెలుగుదేశం నాయకులు యుగంధర్ ఆహ్వానం మేరకు సోమవారం డ్రైవర్స్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే కాలనీలో ప్రభుత్వ స్థలం ఇతరులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో దానిపై స్పందించి స్థానికులకే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.. అనంతరం అమ్మ చెరువు మిట్ట రెండో వార్డులో పరీక్షించిన ఎమ్మెల్యే పది సంవత్సరాలుగా నివాసముంటున్న స్థానికులు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత పది సంవత్సరాల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నల్లగుట్ట కాలనీ ముందుంటుందని గుర్తు చేశారు.. తక్షణ మున్సిపల్ అధికారులు నల్లగుట్ట కాలనీ ప్రాంతంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న మౌనిక వసతుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆదేశించారు.. వాటిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ సోనీ, మైనార్టీ నాయకులు హుస్సేన్, ఎస్ఎం రఫీ, గురు మంచూరు, నాయి బ్రాహ్మణ సంఘం మంజునాథ్, పూలకుంట్ల హరి బాబు , మల్లికార్జున్ నాయుడు, డాన్స్ రెడ్డప్ప, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, నవీన్ చౌదరి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులను జాన్ బాబు, బొమ్మిశెట్టి పురుషోత్తం, శ్రీనివాసుల నాయుడు, రెడ్డి రాయలు, మెడికల్ షాప్ రమేష్, రజక సంఘం నాయకులకు కృష్ణమూర్తి, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# బాలసముద్రంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

**ప్రారంభించిన మాదిరాజు వెంకటరమణా రాజు.**




చౌడేపల్లి జనవరి 20 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ తరపున మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ బాలసముద్రంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా మాదిరాజు వెంకటమ్మరాజు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు నందు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఈనెల 20 నుంచి 31 వరకు నిర్వహిస్తారన్నారు ఈ పశు వైద్య శిబిరాలలో రెండవ విడత గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందును అందివ్వడం జరుగుతుందన్నారు అదేవిధంగా పశువులు లేక దూడల్లో కూడా ఉచిత నట్టల నివారణ మందును స్థాపించడం జరుగుతుందన్నారు అలాగే పశువుల్లో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్ధారణ పరీక్షలు జరిపి ఉచితంగా మందులను ఇస్తారన్నారు శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన పాడి రైతులకు కల్పిస్తారు అన్నారు ఈ అవకాశాన్ని పాడు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు పశు వైద్యాధికారి పవన్ కుమార్ ప్రసంగిస్తూ బాలసముద్రంలో జరిగిన ఉచిత పరిశో వైద్య శిబిరం 74 పశువులకు వన్ టెన్ గొర్రెలకు మేకలకు వైద్య సేవలు బీటెక్ స్ప్రే చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మహమ్మద్ అలీ గోవర్ధన్ నందకుమార్ రెడ్డి ప్రసాద్ పాడి రైతులు పాల్గొన్నారు

# JEE Main 2025 పరీక్షలు

ఈ నెల 22,23,24,28,29 మరియు 30 వ తేదీలలో నిర్వహించనున్న %జీజుజు (మీుఅఅ%) 2025 పరీక్షలు ఆన్లైన్ ద్వారా నిర్వహించబడును . ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

తిరుపతి జిల్లాలో మూడు కేంద్రాలలో 1242 మంది అభ్యర్థులు హాజరు : జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తిరుపతి ,జనవరి 20 : ఈ నెల 22,23,24,28,29 మరియు 30 తేదీలలో నిర్వహించనున్న %జీజుజు (మీుఅఅ%) 2025 పరీక్షల కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. %జీజుజు (మీుఅఅ%) 2025 పరీక్షలు 3 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతందన్నారు. 22, 23, 24, 28, 29 తేదీలలో మొదటి షిఫ్ట్ ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12. గం.ల వరకు రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 3 గం. నుండి సాయంత్రం 6 గం.ల వరకు 30 వ తేది రెండవ షిఫ్ట్ 3 గంటల నుండి 6.30 గంటలకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఉదయం 8 గంటల 45 నిమిషాల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల వరకు మాత్రమే పరీక్ష కేంద్రానికి హాజరు కావలి అని తెలిపారు. జిల్లా లో మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని మరియు ఈ పరీక్ష కేంద్రాల కు రవాణా శాఖ వారిచే రైల్వే మరియు బస్ స్టేషన్ ల నుండి బస్సు సౌకర్యములు ఏర్పాటు చేయడమైనది మరియు పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, గదులు, త్రాగు నీరు, లైటింగ్ తదితర వసతులు కల్పించాలని రవాణా శాఖ అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు దృషి పెట్టాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని తెలిపారు.

పరీక్షా కేంద్రాల వివరాలు: 1. అయాన్ డిజిటల్ జూ పార్క్, చెర్లోపల్లి, తిరుపతి %- 928 %2. అయాన్ డిజిటల్ జూ పార్క్, కె ఎం ఎం రామిరెడ్డిగారి పల్లి చంద్రగిరి తిరుపతి- 2293. ఎన్.బి.కె.ఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్, విద్యా నగర్ కోట మండలం- 85

## బాలాజీ నగర్ లో అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని

# కమిషనర్ కు టిడిపి నాయకులు ఫిర్యాదు



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగరంలో ని బాలాజీ నగర్ లో ఆక్రమించి అక్రమంగా నిర్మాణం చేసిన పక్కా వాణిజ్య భవనాన్ని ఎన్ని ఫిర్యాదులు చేసినా తొలగించకపోవడంతో బాలజీ నగర్ లోని 13, 14, 15, 16 డివిజన్ల తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలు కలిసి సమిష్టిగా సోమవారం కమిషనర్ మల్లవరపు సూర్య తేజ కి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో రోడ్డు వెడల్పు చేయడానికి తొలగించిన ఆక్రమణల స్థానంలో సుబ్బారెడ్డి అనే వ్యక్తి పక్కా వాణిజ్య సముదాయాన్ని నిర్మించారని, దాన్ని తొలగించమని మూడు నెలలుగా మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల్లో చలనం లేదని అన్నారు.

ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించమని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కమీషనర్ సూర్య తేజ కి వ్రాత పూర్వక ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. మంత్రి నారాయణ సైతం 16వ తేదీ మున్సిపల్ కార్యాలయంలో జరిపిన సమీక్షా సమావేశంలో ఈ అక్రమ నిర్మాణం చర్చకు వచ్చినప్పుడు వెంటనే తొలగించమని ఆదేశించడం జరిగింది. అయినప్పటికీ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో మరల ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మంత్రి ఆదేశాలు పాటించమని ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించమని నాలుగు డివిజన్ల పార్టీ నాయకులు కమిషనర్ సూర్య తేజ కి ఫిర్యాదు చేశామని తెలియజేశారు.

ఒక సామాన్యుడు ఇల్లు కట్టుకునేటప్పుడు అనుమతించిన ప్లాన్ ను మించి ఒక గది అదనంగా వేసుకుంటే నిర్ధాక్షణంగా కూల్చేసే అధికారులు, అదేవిధంగా కోట్లు పెట్టుబడి పెట్టి తన సొంత స్థలంలో అపార్ట్మెంట్ కట్టే బిల్డర్ ఒక ఫ్లోర్ అదనంగా నిర్మాణం చేస్తే కూల్చేసే అధికారులు మున్సిపల్ రోడ్డులో పక్కా కమర్షియల్ భవనం నిర్మాణం చేస్తే దానిమీద ఎన్ని అభ్యంతరాలు వచ్చినా చర్యలు తీసుకోక పోవడంలో చిదంబర రహస్యం ఏమిటని ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ప్రశ్నించారు. నగరంలో వ్యాపార సంస్థలు, డాక్టర్లు వాళ్ళ సంస్థల ముందు బోర్డులు పెట్టుకుంటే నిర్ధాక్షణంగా తొలగించే అధికారులు ఇన్ని ఫిర్యాదులు వచ్చినా ఈ భవనాన్ని ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. దీని పై కమీషనర్ వెంటనే నిర్ణయం తీసుకొని ఆక్రమిత భవనాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాని మస్తాన్, ఆంచూరు శ్రీనివాసులు నాయుడు, కమ్మ పెంచల్ చౌదరి, ఆకుల హనుమంతు రావు, పెనుబర్తి సాయిరాం, కాయల తిరుపతి, శ్రీకృష్ణ, శ్రీకాంత్, పూజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో పారాగ్లైడింగ్ ట్రయల్ రన్ సక్సెస్



పారా గ్లైడింగ్ ... మరిచిపోలేని థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తోంది. పారా గ్లైడింగ్ కోసం భారత టూరిస్టులు, సినీప్రముఖులు పనిగట్టుకుని విదేశాలకు వెళ్తారు పర్వతాలు, లోయలలో పారాగ్లైడింగ్ చేసి గొప్ప అనుభూతిని పొందుతారు. ఇక మీదట పారా గ్లైడింగ్ కోసం మనవాళ్లెవరూ విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు..

మన్యంలో ప్రకృతి పరవశిస్తోంది. అరకు అందాలు కనువిందు చేస్తున్నాయి. వెండిమబ్బులు గాల్లో తేలుతున్న అక్కడి ఆహ్లాదకర వాతావరణం, అందమైన దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. అరకు లోయతో పాటు లంబసింగి, వంజంగిలోని ఈ మేఘాల కొండలు మైమరిపిస్తున్నాయి. ఆకాశమే దిగివచ్చిందా అన్నట్లు ఈ అద్భుత దృశ్యాలు ఔరా అనిపిస్తున్నాయి. అరకులో ఉన్నామా%ౌ% ఆకాశంలో విహరిస్తున్నామా అన్న అనుమానాలు కలిగిస్తున్నాయి. మన అరకువ్యాలీ ఇప్పుడు ఇంకా చాలా డెవలప్ అయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అరకులో పారాగ్లైడింగ్ అకవకాశాన్ని కల్పించబోతోంది. ఇప్పటికే అందాల అరకులోయ అద్భుతసోయగాలతో పర్యాటకులను ఫిదా చేస్తోంది. ప్రకృతి వరప్రసాదం అరకువ్యాలీకి అదనపు హంగులు అద్దుతోంది ఆంధ్ర ప్రదేశ్ సర్కార్ అరకు లోయలో ఇక పారాగ్లైడింగ్ అందుబాటులోకి రాబోతోంది. ట్రయల్ రన్ సక్సెస్ అయింది. మాడగడ సన్‌రైజ్ వ్యూపాయింట్ దగ్గర ట్రయల్ రన్ నిర్వహించారు కోచ్ విజయ్. హిమాచల్‌కు చెందిన పైలెట్లు పారాగ్లైడింగ్ చేశారు. నెలాఖరు నుంచి అందుబాటులో తెచ్చేలా ప్రణాళికలు

అరకు ప్రాంతంలో గాలివాటాన్ని అంచనా వేసి.. వాతావరణ పరిస్థితులు ఎంత వరకూ అనుకులిస్తాయనే దానిపై ఓ అంచనాకు వచ్చాక ట్రయల్ రన్ చేశారు. ట్రయల్ రన్ సక్సెస్ కావడంపై కోచ్, పైలట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అరకులోయ పారాగ్లైడింగ్ ఎంతో అనుకూలంగా ఉందన్నారు. ఈ నెలాఖరులో నిర్వహించే అరకు ఉత్సవాల నాటికి పారా గ్లైడింగ్ అందుబాటులోకి తేనున్నారు. ఇందుకోసం అధికారులు అన్నిఏర్పాట్లు చేస్తున్నారు.

థర్డ్ హాట్ ఎయిర్ బెలూన్ రైడ్‌లు, పారామోటర్ రైడింగ్ అడ్వెంచర్‌తో అరకు వ్యాలీ గత కొన్ని నెలలుగా పర్యాటకుల సాహస క్రీడలకు హబ్‌గా మారింది. ఇప్పుడు ఉత్సవాలకు పారాగ్లైడింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతోంది.

# టిడ్కో గృహాల ప్రాంగణాల్లోనే సచివాలయాల ఏర్పాటు

**కమిషనర్ సూర్యతేజ**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్ ): నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని, అందులో భాగంగా అన్ని ప్రాంతాల్లోని టిడ్కో గృహాల సముదాయాల ప్రాంగణాలలో సత్వర పౌరసేవల కొరకు ప్రత్యేకంగా ఒక్కో సచివాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ ఎం . సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో హైమాక్స్ విద్యుత్ దీపాలతో పరిసరాలన్నీ రాత్రిపూట స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేశామని అన్ని ప్రాంగణాల్లో ప్రత్యేక శానిటేషన్ సిబ్బంది తో జంగిల్ క్లియరెన్స్, పిచ్చి మొక్కలను తొలగించామని తెలిపారు. అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది గస్తీని ముమ్మరం చేసి ప్రాంగణంలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన గృహాలలో లబ్ధిదారులందరూ చేరేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, సచివాలయాల వారీగా లబ్ధిదారులు గృహాలలో చేరేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

విభాగాల వారీగా రెవెన్యూ 01 - , ఇంజనీరింగ్ -08 , హౌసింగ్ 25- , పబ్లిక్ హెల్త్ -02 , టౌన్ ప్లానింగ్ 07 - , మొత్తం-43 ఫిర్యాదులను అందుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ సిటీ ప్లానర్ హిమబిందు, అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి

**కమిషనర్ సూర్య తేజ**



నెల్లూరు , మనం న్యూస్, (కార్పోరేషన్ )

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, బకాయిలు చెల్లించని వారి కనెక్షన్లను వెంటనే తొలగించాలని వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. కార్పోరేషన్

కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టిడ్కో హౌసింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పదివేల రూపాయల కన్నా ఎక్కువ బకాయి ఉన్నవారినుంచి బాకీల వసూళ్ల కోసం సచివాలయ అడ్మిన్ కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. బకాయి చెల్లించని గృహాలకు కనెక్షన్ తొలగించాలని, వ్యాపార సంస్థలు అయితే వాటిని సీజ్ చేయాలని ఆదేశించారు.

నీటి యాజమాన్యంపై అవగాహన కోసం కార్యదర్శులను సంగం మండలం మహ్మదాపురంలోని స్టోరేజ్ ట్యాంక్ వద్దకు తీసుకెళ్లి తాగునీటి సరఫరా విధానాన్ని ప్రత్యక్షంగా చూపించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధిదీపాలు, పార్కుల నిర్వహణ, డివైడర్లపై పచ్చదనం తదితర అంశాలపై సచివాలయ పరిధిలోని ప్రాంతాలను క్రమం తప్పకుండా కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు.

నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా తగిన చర్యలు ప్రతి ఒక్క కార్యదర్శి తీసుకోవాలని సూచించారు. ఖాళీ స్థలాలలో జంగల్ క్లియరెన్స్ చేయడానికి సిబ్బందిని, వాహనాలను ఏర్పాటు చేసుకొని త్వరితగతిన పనులను పూర్తి చేసేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని తెలిపారు. రోడ్ల మరమ్మతుల పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షిస్తూ పెండింగ్లో ఉన్న ఇతర పనులు కూడా పూర్తయ్యేలా విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్లపై ఉన్న గుంతలు, గోతులను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు అవసరమైన చోట్ల సి. సి. రోడ్డు నిర్మాణాలకు ప్రణాళికలను కూడా సిద్ధం చేయించాలని కమిషనర్ సూచించారు.

ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, ప్రజాపార్కులు పరిశుభ్రంగా ఉండేలా అనునిత్యం చర్యలు తీసుకోవాలని, ఆకస్మిక తనిఖీల్లో నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత కార్యదర్శి పై శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

సచివాలయం పరిధిలోని రోడ్లపై ఉన్న స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం నిబంధనల మేరకు ఉండేలా సరిచూసుకోవాలని అవసరమైన పెయింటింగ్, మార్కింగ్, విద్యుత్ దీపాలు ఉండేలా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పీడ్ బ్రేకర్లు అవసరం లేని చోట వాటిని తొలగించేలా చర్యలు కూడా తీసుకోవాలన్నారు. తాగునీటి పైప్ లైన్, డ్రైన్ కాలువలకు కలవకుండా విడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కార్యదర్శులకు సూచించారు.

టిడ్కో గృహాలలో లబ్ధిదారులందరూ చేరేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. గృహ సముదాయాల ప్రాంగణంలో సచివాలయాన్ని ఏర్పాటు చేసి స్థానికులు అందరికీ అన్ని రకాల సేవలను అందుబాటులోకి తేనున్నామని పేర్కొన్నారు. గృహ సముదాయాల ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రము, పోలీస్ అవుట్ పోస్టు ఇతర మౌలిక వసతులను కల్పించి, పెన్షన్ దారుల గృహాలకు నేరుగా లబ్ధిని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న గృహాల నిర్మాణాలలో ఆప్షన్ 3 పూర్తి చేసి వారంలోపు స్టేజ్ కన్వర్షన్ జరిగేలా పనులను వేగవంతం చేయాలని, బేస్మెంట్ పనులు, రూఫ్ లెవెల్ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిడ్కో ఎస్.ఈ మహేష్, ఈ.ఈలు, డి.ఈ లు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, శ్రీనివాసులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాకు రక్షణ కల్పించడం కోసం గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి




**బాధితుల ఆవేదన**

**కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మాజీమంత్రి కాకాణికి లేదు**

**కోళ్లదిన్నె ఘటనపై మండిపడ్డ బాధితులు, టిడిపి శ్రేణులు**

కావలి, మనం న్యూస్: మారణాయుధాలతో వచ్చి, భయకంపితులను చేస్తూ తమపై దాడి చేయబోతే ఆత్మ రక్షణ కోసం అడ్డుకోవడం తప్పా? అని బోగోలు మండలం ఏనుగుల బావి పంచాయతీ కోళ్లదిన్నె గ్రామ బాధితులు ఆవేదన మీడియా ముందు వ్యక్తం చేశారు. సోమవారం బాధితులు తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి కావలి టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు, టీడీపీ నేతలు మాట్లాడారు. గ్రామంలో వైసీపీ నాయకులు టీడీపీ ఫ్లెక్సీ కి అడ్డుగా వైసీపీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయదలచారని, దానిని వారించినందుకు గ్రామంలో మాపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. గాయపడిన మేము చికిత్స పొందటం కోసం కావలి ఏరియా వైద్యశాలకు రావడం జరిగిందని, కత్తులు, కొడవళ్ళతో మాపైకి దాడికి రావడం జరిగిందని, మా ప్రాణాలను రక్షించుకోవడానికి వారిని అడ్డుకునే క్రమంలో ఘర్షణ జరిగిందని తెలిపారు. పెద్ద ఎత్తున రోగులు ఉండే ప్రభుత్వ ఆసుపత్రిలోకి మారణాయుధాలతో ప్రవేశించి, మా పైనే దాడికి పాల్పడటం దుర్మార్గం అని అన్నారు. అధికారం కోల్పోయినా వైసీపీ నేతల దౌర్జన్యాలు తగ్గడం లేదని, ఇంకా తమ హవా చూపడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. గతంలోనూ మా గ్రామంలోని టీడీపీ నాయకులపై దాడులు చేయడం జరిగిందని, తిరిగి మాపైనే కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో ప్రశ్నించినా, ఫ్లెక్సీ కట్టినా, చిన్న కార్యక్రమం చేపట్టిన కేసులు నమోదు చేశారని, వేధించారని వాపోయారు. వైసీపీ నేతలది దాడుల సంస్కృతి అని విమర్శించారు. టీడీపీ నేతలపై వైసీపీ నేతలు దాడి చేసి, నెపాన్ని టీడీపీ వారిపై నెట్టడానికి ప్రయత్నించడం దుర్మార్గం అని అన్నారు. మా గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి వైసీపీ నేతల నుండి మాకు రక్షణ కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి లకు లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్రం ముందుకు నడుస్తుందని తెలిపారు. కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పెద్ద ఎత్తున నిధులు తీసుకుని వచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని తెలిపారు. చంద్రబాబు విజ్ఞత కలిగిన నాయకుడని, శాంతి భద్రతల విషయంలో రాజీ పడరని తెలిపారు. అదేవిధంగా శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కూడా ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ప్రశాంత కావలి నియోజకవర్గం లో చిచ్చురేపవద్దని, మీ అరాచకాలను సాగనివ్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్లదిన్నె గ్రామ బాధితులు, కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, దావులూరి దేవ కుమార్, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి సుధీర్, కోడూరు వెంకటేశ్వర రెడ్డి, వెంకారెడ్డి, రావి విజయ్, పైడి శ్రీహర్ష, ప్రసన్న, తిరివీధి ప్రసాద్, వల్లూరి వెంకట కిరణ్ కుమార్, బాధిత కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ కుటుంబాని అండగా ఉంటా

**మేయర్ స్రవంతి జయవర్ధన్**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థలోని చెత్త సేకరణ వాహనం డ్రైవర్ గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన చెరుకూరు సుబ్రహ్మణ్యం పార్థివదేహానికి నెల్లూరు నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ దంపతులు సోమవారం నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థకు చెందిన కార్మికుడు చెరుకూరు సుబ్రహ్మణ్యం అకాల మరణం బాధాకరం అని తెలియజేశారు.సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం,నగరపాలక సంస్థ నుండి సుబ్రహ్మణ్యం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అని తెలియజేశారు.

## ఈనెల 22వ తేదీ నుండి జరిగే జేఈఈ మెయిన్స్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

జిల్లా కలెక్టర్ఒ.ఆనంద్ కోవూర్ ఆర్సి ఇంచార్జ్, జనవరి 20, మనం న్యూస్ :ఈ నెల 22 వ తేదీ నుండి జరిగే జె ఇ ఇ మెయిన్స్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు.కోవూరు మండలం గంగవరం లోని గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్%ఉ% టెక్నాలజీ , పొట్టేపాలెంలోని ఇయాన్ డిజిటల్ జోన్,తిరుపతి జిల్లా కోట లోని ఎన్.బి.కె.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలలో పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని,విద్యుత్ సరఫరాకు,ఇంటర్నెట్ కు అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు జరగనున్న జేఈఈ మెయిన్స్ పరీక్షకు అడ్మిట్ కార్డులను జాతీయ పరీక్షల సంస్థ విడుదల చేసింది. 22 నుండి 24వ తేదీ వరకు నిర్వహించబోవు పరీక్షకు ఎన్ టి ఎ వెబ్సైట్ నుండి అడ్మిట్ కార్డులను డౌన్లోడ్ చేసుకోవలసిందిగా తెలిపింది. ఆ తర్వాత తేదీల పరీక్షకు తదుపరి డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.పరీక్ష కేంద్రాలకు తప్పనిసరిగా తీసుకెళ్లవలసిన వాటి వివరాలు. ఎన్ టి ఏ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసిన అడ్మిట్ కార్డు, ఆన్సర్ షీట్ పై అతికించేందుకు పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దరఖాస్తు చేసిన సమయంలో అప్లోడ్ చేసిన గుర్తింపు కార్డు ఒరిజినల్, బాల్ పాయింట్ పెన్, నీళ్ల బయటకు కనిపించే వాటర్ బాటిల్ .



## బాల్య మిత్రుని పరామర్శించిన మంత్రి ఆనం

నెల్లూరు, మనం న్యూస్: స్వల్ప గాయాలతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న తన బాల్యమిత్రుడు కొండా సత్య నారాయణ గుప్తా ని నెల్లూరు లక్ష్మీపురంలోని ఆయన నివాసంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం పరామర్శించారు .

## చంద్రశేఖర్ రెడ్డి ని కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



నెల్లూరు,మనం న్యూస్ : నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ , ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని 52వ డివిజన్ వై సి పి సీనియర్ నాయకులు మహబూబ్ భాష ఆధ్వర్యంలో 5 వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు షబ్బీర్, రహీమ్, కాలెమ్మ, మున్నా, సోమవారం భారీ సంఖ్యలో ,కార్యకర్తలు కలిశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పని చేస్తామని తెలిపారు. పార్టీలో అన్ని వర్గాల వారిని సమన్వయం చేసుకుంటూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పనిచేయాలని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి సూచించారు.

## రాజేష్ కు డాక్టర్ ప్రధానం చేసిన ఎస్ వి యూనివర్సిటీ



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు రూరల్, ములుమూడి గ్రామానికి చెందిన ములుమూడి రాజేష్ కు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. " ఏఐ ఎనేబుల్డ్ పవర్ క్వాలిటీ ఎన్హాన్స్మెంట్ ఇన్ రెన్యువబు ల్ ఇంటిగ్రేటెడ్ స్టాండఎలోన్ సిస్టమ్స్ " అనే అంశం మీద శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి, ఈ. ఈ. ఈ విభాగానికి సంభందించిన ప్రొఫెసర్ డాక్టర్ ఏ.లక్ష్మీదేవి పర్యవేక్షణలో పరిశోధనా అంశము సమర్పించినట్లు తేలిపారు. కృత్రిమ మేధస్సు అల్గారిథమ్‌లు సౌర ఉత్పత్తిని, గాలి శక్తి పెంచడానికి,ఇంటిగ్రేటెడ్ స్టాండ్అలోన్ సిస్టమ్‌లలో విద్యుత్ నాణ్యత, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచడానికి చాలా సమర్థవంతంగ ఉపయోగపడుతుందని తేలిపారు.

ఈ సంధర్భంగా డాక్టరేట్ పొందిన ములుమూడి రాజేష్ ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి , ఈ. ఈ. ఈ. విభాగధిపతి డాక్టర్ ఎస్. సురేష్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు. నెల్లూరు రూరల్, ములుమూడి గ్రామానికి చెందిన తాను, ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థలలో పనిచేస్తూ డాక్టరేట్ పొందడానికి ఎంతో సహాయ సహకారాలు అందించినటువంటి కళాశాల కరెస్పాండంట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కి ఎంతో రుణపడి ఉంటానని రాజేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి



బుచ్చిరెడ్డిపాలెం, జనవరి 20,మనం న్యూస్: సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా నాయకులు ముత్యాల గుర్నాధం పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లాలో జరుగుతున్న ప్రచార జాత సోమవారం సాయంకాలం ఆర్టిసి బస్సు సెంటర్ కి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని దీంతో ప్రజలు నిత్యం అనేక సమస్యలతో సతమౌతున్నారు అని అన్నారు రైతులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని వారికి ఇవ్వాల్సిన రాయితీలను ఇవ్వకపోవడం, పండించిన పంటకి గిట్టుబాటు ధర లేకపోవడంతో వ్యవసాయం ప్రమాదంలో పడిందన్నారు. వెంటనే రైతులను ఆదుకోకుంటే భవిష్యత్తులో తిండిగింజలు సమస్య ఉత్పన్నమవుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికులు జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు పనికి ఆహార పథకం పని దినాలను పెంచి వారికి జీవనోపాధి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం జూనియర్ భాగస్వామిగా ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బలవంతంగా ప్రజలపై భారాలు వేస్తున్నారు అని అన్నారు విశాఖ ఉక్కును గనులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు మండల కార్యదర్శి రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలపై అధిక భారాలు మోపిందన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారం చేపట్టి ఇప్పటివరకు ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదన్నారు.నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గండవరపు శేషయ్య, చల్లకొలుసు మల్లికార్జున, రేకులగుంట అంకయ్య, పోతంశెట్టి శ్రీనివాసులు, గరికపాటి సురేష్, షేక్ జానీ భాష, కన్నయ్య, సిహెచ్ వి రత్తయ్య, షేక్ ఖాదర్ బాషా, దత్త శ్రీ కోటయ్య పార్టీ, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం పై కలెక్టర్ చర్యలు



కోవూర్ ఆర్సి ఇంచార్జ్, జనవరి 20,మనం న్యూస్: కొడవలూరు మండలం రేగడిచెలిక పంచాయతీ సర్పంచ్ నల్లావుల శ్రీనివాసులు, పే పెమ్మారెడ్డి పాలెం సర్పంచ్ నవీన్ చెక్ పవర్ ను జిల్లా కలెక్టర్ ఆనంద్ రద్దు చేశారు .నిధుల దుర్వినియోగమునకు సంబంధించి దగదర్తి మండలం తడకలూరు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, విడవలూరు మండలం పంచాయతీ కార్యదర్శి బి .మధుసూదన, బోగోలు మండలం చెన్నారాయులు పాలెం పంచాయతీ కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ లను సస్పెండ్ చేశారు.

## మల్లారెడ్డి, సతీష్ రెడ్డిలకు ఘన సన్మానం శ్రీవారి చిత్రపటం అందజేత



బు చ్చి రె డ్డి పా లె ం, జనవరి 20,మనం న్యూస్: రెండవసారి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు ట ం గ ు ట ూ ర ు . మల్లారెడ్డిని మరియు బుచ్చిరెడ్డిపాళెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన చెర్లో సతీష్ రెడ్డిని బుచ్చి లోని పార్టీ కార్యాలయం నందు నగర పంచాయతీ కౌన్సిలర్లు షేక్ షాహుల్, ప్రమీలమ్మ ,అనంతమ్మ , మోర్ల జయంతి , షేక్ షకీల బేగం ,యానాది రెడ్డి ,మల్లారెడ్డి , మరియు వైస్సార్సీపీ నాయకులు షేక్ బాబు , కంటా ప్రసాద్ రావు పూలమాలవేసి శాలువా కప్పి సన్మానం చేసి శ్రీవారి చిత్రపటాలని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.